# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 174 | ఆదివారం 22-06-2025 | పేజీలు : 12 | వెల-3


## వర్షించు మేఘమా..?

**అంటూ ఎదురుచూపు**

**పలుప్రాంతాల్లోతొలకరి వర్షాలకు**


**నాటిన విత్తనాలు**

**వర్షం కురిస్తేనే పంటలకు ప్రాణం**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో**

**ఆశించిన స్థాయిలో కురవని వర్షాలు**

**పంటల సాగుపై సందిగ్ధంలో రైతులు**




వరుణుడి కరుణ కోసం అన్నదాతలు నిరీక్షిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ఆరంభమై నెల రోజులు కావొస్తున్నా ఒక్క వాన కూడా సరిగా కురవకపోడంతో ఆకాశంవైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే నాటిన విత్తనాలకు చినుకమ్మ స్పర్ష తగిలితేనే మొలకెత్తే అవకాశాలున్నాయి. లేకపోతే విత్తనాలు ఎండిపోయి రైతులకు నష్టం వాటిల్లనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పంటల సాగుపై రైతులు సందిగ్ధంలో పడ్డారు.


-మిగతా2లో


## 'యోగాంధ్ర'పై జగన్ విమర్శలు...

## సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ కౌంటర్



- యోగాంధ్ర కోసం ప్రజాధనం వృథా చేస్తున్నారన్న జగన్
- ఘాటుగా స్పందించిన సీఎం చంద్రబాబు
- రుషికొండ ప్యాలెస్‌కు వందల కోట్ల ఖర్చు చేసిన వాళ్లు కూడా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం
- యోగాంధ్రకు కేంద్రం రూ.75 కోట్లు ఇచ్చిందని స్పష్టీకరణ



## ఉచిత విద్య..మిథ్య

**ప్రైవేటు విద్యాసంస్థల్లో 25శాతం సీట్లు..**

**ఉచిత అడ్మిషన్లకు అడ్డంకులెన్నో!**

**జిల్లాలో 360 ప్రైవేటు ప్రాథమిక పాఠశాలలు..**

**223 విద్యాసంస్థల్లోనే అరకొరగా అడ్మిషన్లు!**





## విశాఖకు విశ్వఖ్యాతి

- అద్భుతంగా యోగాంధ్ర కార్యక్రమం
- జనసంద్రమైన సాగరతీరం
- స్వచ్ఛందంగా తరలివచ్చిన వైనం
- గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు
- సమష్టి కృషికి సంకేతం

విశాఖపట్నం చరిత్రలో 'యోగాంధ్ర' ఓ సువర? అధ్యాయం. మరిచిపోలేని ఘట్టం. విశాఖ నుంచి భీమిలి వరకూ సాగరతీరం శనివారం సూర్యోదయానికి ముందే జనసంద్రంగా మారిపోయింది. ఒక పద్ధతి ప్రకారం అంతా గంటసేపు యోగాసనాలు వేసి విశాఖను గిన్నిస్ రికార్డులోకి ఎక్కించారు. దాదాపు మూడు లక్షల మంది ప్రజలు తరలివచ్చి స్వఛరేదంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాధారణంగా ఎవరైనా తెల్లవారు



## సీసీఆర్ కార్డులు ఎప్పుడిస్తారో?

- కౌలు రైతుల ఎదురుచూపు
- ఇప్పటి వరకు 25 శాతం కూడా ఇవ్వలే!
- సాంకేతిక సమస్యలతో సతమతం
- 'అన్నదాత సుఖీభవ' అందని ద్రాక్షేనా!




**అఖిల ప్రపంచం యోగ ముద్ర వేసింది!**

**ఆసేతు హిమాచలం యోగమయమైంది!**

**ఆంధ్ర... ఆనంద యోగాంధ్రగా మారింది!**

# ఆకాశంవైపు ఆశగా..

వానాకాలంలో నైరుతి రుతుపవనాలు నిరీ?త సమయం కంటే ముందుగానే కేరళను తాకాయి. రోహిణి కార్తెలోనే చిరుజల్లులతో కూడిన వర్షాలు కురిశాయి. జూన్ రెండో వారంలోగా విస్తారం గా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. అయితే వర్షాలు విస్తారంగా కురవకపోవడంతో పంటల సాగుపై రైతులు సందిగ్ధంలో పడ్డారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో అక్కడక్కడ ఓ మోస్తారు వర్షా లు కురిసి ఆశలు చిగురింపజేసి నా, పూర్తిస్థాయిలో కురవకపోవడంతో సందిగ్ధం నెలకొంది. మెజార్టీ మండలాల్లోనూ సాధారణకంటే తక్కువగా వర్షపాతం నమోదైంది. కేవలం కొన్ని మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో వానాకాలంలో ఇప్పటివరకు సాధారణంగా 70.1 మి.మీ.ల వర్షపాతానికి 49.6 మిల్లీమీటర్ల వర్షపాతం, సూర్యాపేట జిల్లాలో 62.9 మి.మీ.లకు కేవ లం 15.6 మి.మీ.లు నల్లగొండ జిల్లాలో 64.9 మి.మీ. ల వర్షపాతానికి 43.0 మి.మీ.ల వర్షపాతం నమోదైం ది. మే నెలాఖరు, జూన్‌లో కురుస్తోన్న ఓ మోస్తారు వర్షంతోపాటు చిరుజల్లులకు పలుచోట్ల రైతులు వరి, పత్తి, మొక్కజొన్న, కందులు, మినుములు, జొన్న, తదితర విత్తనాలను వేయడంతోపాటు వరి నారు మళ్లను కూడా పోశారు. వానాకాలం అదును దాటుతున్నప్పటికీ ఆశించినస్థాయిలో వర్షాలు కురవలేదు. వరుణుడు ముఖం చాటేయడంతో జిల్లాలో ఎండలు మండుతున్నాయి. ముందస్తు తొలకరి జల్లులకు విత్తనాలు విత్తుకున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో వానాకాలం సీజన్ అనుభవం ద ృష్ట్యా విత్తనా లు వేసేందుకు రైతులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. వర్షాలు ముందస్తుగా మురిపించి, ఆ తర్వాత రైతులను ఏడ్పిస్తాయా? అని రైతులు ఆలోచనలో నిమగ్నమయ్యారు. విత్తనాలు పొలాల్లో వేసిన పక్షం లో మొక్కలు పెరిగి..., పొలాల్లో మొలిచినా మొక్కలు ఎండిపోయే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌లో భారీ వర్షాలు కురిస్తేనే పెద్దఎత్తున పంటల సాగుచేసే యోచనలో ఉన్నారు.

**చెరువుల్లోకి చుక్కనీరు చేరని వైనం** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరలేదు. భూగరజేలాలు కూడా అంతంత మాత్రంగానే పెరిగాయి. ఈ నేపథ్యంలో వరి నారు నాటితే నీరు లేక ఎండిపోయే ప్రమాదం ఉంది. దీంతో నారుమళ్లు ఎరువులు సిద్ధం చేసుకుని, భారీ వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మేఘాలు దట్టంగా కమ్ముకుంటున్నాయే తప్ప పెద్దగా వర్షాలు కురవడంలేదు. చిరుజల్లులకే పరిమితమవుతోంది. రెండు మిల్లీ మీటర్ల నుంచి ఐదు మిల్లీమీటర్ల వర్షపాతం కురుస్తుంది. కనీసం సెంటీమీటరు వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓ మోస్తారు వర్షాలు కురుస్తున్నప్పటికీ, గ్రామీణ మండలాల్లో చిరుజల్లులకే పరిమితమవుతుంది. చెరువులు, కుంటల్లోకి చుక్కనీరు కూడా చేరలేదు. దీంతో వర్షం జాడ లేక రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలో జూలై నెలాఖరు వరకు ఖరీఫ్ సీజన్ ఉంటుందని, జొన్న, పత్తి, మొక్కజొన్న తదితరుల పంటలు వేసుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. ఈ వారం రోజుల్లోగా విస్తారంగా వర్షాలు కురిస్తేనే రైతులు కరువు నుంచి గట్టెక్కే అవకాశముంది.

**నెలరోజులు కావొస్తున్నా..** ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలరోజులు పూర్తయిం ది. ఈసారి వాతావరణశాఖ ప్రకటించినట్టుగానే ముందస్తుగా వర్షాలు కురిసినప్పటికీ, ఆశించిస్థాయిలో వర్షాలు పడలేదు. పలు మండలాల్లో సాధారణం కం టే తక్కువగా వర్షపాతం నమోదైంది. పలు ప్రాం తా ల్లో తొలకరి వర్షాలకు పత్తి, మొక్కజొన్న, వరి, పెసర, విత్తనాలు నాటారు. అవన్నీ కూడా మొలకలు వచ్చా యి. వర్షాలు ముఖం చాటేయడంతో మొక్కలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. బోర్లుబావులు ఉన్న రైతులు పొలాలు తడిపేందుకు తిప్పలు పడుతున్నారు. నీటి సౌకర్యంలేని రైతులకు వర్షం కురిస్తేనే పంటలకు ప్రాణం అన్నట్టుగా పరిస్థితి ఏర్పడింది. ఎండల తీవ్రత ఉన్నప్పటికీ, సాయంత్రంవేళ ఆకాశం మేఘావ ృతమవుతుండడంతో వర్షం కురుస్తుందని ఎదురుచూస్తున్న రైతులకు నిత్యం నిరాశే ఎదురవుతోంది.

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వర్షాభావ పరిస్థితి..** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సీజన్‌లో భారీ వర్షాలు కురవలేదు. దీంతో అన్ని మండలాల్లోనూ వర్షాలకోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట జిల్లాలో తక్కువగా వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 23 మండలాల్లోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో ఈ సీజన్‌లో ఇప్పటివరకు 62.9 మి.మీ.ల వర్షపాతానికి కేవలం 15.6 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ సాధారణంకంటే 75శాతం మేరకు వర్షపాతం తక్కువగా నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో వానాకాలం సీజన్‌లో ఇప్పటివరకు 70.1 మి.మీ.ల వర్షపాతానికి 49.6 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 17మండలాలకు గానూ... ఆత్మకూరు(ఎం), చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, సంస్థాన్‌నారాయణపురం, తుర్కపల్లి, రాజాపేటలో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగతా మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. నల్లగొండ జిల్లాలో సాధారణంగా 64.9 మి.మీ.ల వర్షపాతానికి 43.0 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో 31 శాతం వర్షపాతం తక్కువగా నమోదైంది. జిల్లాలో మొత్తం 33 మండలాలకు కొండమల్లేపల్లి, దేవరకొండ, గుండ్లపల్లి, చందంపేట, గట్టుప్పల్, మర్రిగూడ, చింతపల్లి, చిట్యాల, నకిరేకల్ మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగతా మండలాల్లో సాధారణంకంటే తక్కువగా వర్షపాతం నమోదైంది.

**వర్షం కోసం ఎదురుచూస్తున్నాం : శ్రవణ్‌కుమార్‌రెడ్డి, రైతు, సీతారాంపూం**

" వానాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. భారీగా వర్షాలు కురిస్తేనే పంటలను సాగుచేసే అవకాశం ఉంది. సాధారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదైంది. చెరువులు, కుంటల్లోకి నీరు చేరలేదు. దీంతో భూగరజేలాలు పెరగలేదు. వ్యవసాయ బోర్లలోనూ నీరు అంతగా చేరలేదు. వేసవిలో మాదిరిగానే నీరు వస్తోంది. వరి నాటు వేసేందుకు సిద్ధం చేసుకుంటున్నాం.

# ఉచిత విద్య..మిథ్య

పేద, బడుగు, బలహీనవర్గాల కుటుంబాల్లోని పిల్లలకు అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం సీట్లకు ఉచిత అడ్మిషన్లు ఇవ్వాలన్న నియమ నిబంధనలు సక్రమంగా అమలు కావడం లేదు. ఉచిత అడ్మిషన్లకు పలు ప్రైవేటు విద్యాసంస్థలు నిరాకరిస్తుండగా, తమకు నచ్చిన ప్రైవేటు స్కూలును ఈ పథకంలో ఎంచుకునే అవకాశం లేక పిల్లలను చేర్చడానికి తల్లిదండ్రులు విముఖత చూపిస్తుండడం, పలు ఇతర కారణాలు ఉచిత కార్పొరేట్ విద్యకు ఆటంకాలుగా ఉన్నాయి.విద్యా హక్కుచట్టం%--%2009 సెక్షన్ 12(1)సీ నిబంధనల మేరకు అన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో ఒకటో తరగతికి ప్రభు త్వం కేటాయించిన సీట్ల సంఖ్యలో 25 శాతం సీట్లను ఎస్సీ, ఎస్టీ, అనాథలు, హెచ్‌ఐవీ ఎఫెక్టెడ్, దివ్యాంగులు, బీసీలు, మైనార్టీలు, ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొం టున్న వెనుకబడినవర్గాలు, పరిమిత వార్షికా దాయం వున్న ఓసీలు, తదితర కుటుంబాల పిల్లలకు ఉచిత ప్రవేశాలు కల్పించాలి. ఇలా ఒకటో తరగతిలో ఉచిత సీట్లకు అడ్మిషన్ పొం దిన బాలబాలికలు 8వ తరగతి పూర్తి చేసేవరకు అదే ప్రైవేటు విద్యా సంస్థలో కొనసాగ వచ్చు. ఒకవేళ తల్లిదండ్రులకు ఇష్టంలేకపోతే పిల్లల ను వేరే స్కూలుకు మార్చు కోవచ్చు. అయితే స్కూలు మారినా లేదా నేరుగా రెండో తరగతి, ఆపై తరగతు ల్లోకి 25 శాతం సీట్లకు ఉచిత అడ్మిషన్ నిబంధన వర్తించదు. రాష్ట్రంలో మూడు విద్యాసంవత్సరాలుగా ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత అడ్మిషన్లను అమలు చేస్తున్నారు. జిల్లాలో గత విద్యాసంవత్సరం (2024%--%25)లో 194 ప్రైవే టు విద్యాసంస్థల్లో ఉచిత అడ్మిషన్ల నిమిత్తం రెండు విడతల లాటరీ విధానంలో 723 మంది పిల్లలను ఎంపిక చేయగా 526 మంది వారికి కేటాయించిన ప్రైవేటు పాఠశాలల్లో చేరగా, మరో 197 మంది వివిధ కారణాల వల్ల చేరలేదు. 2023%--%24లో 497మందికి సీట్లు కేటాయించగా 318 మంది చేరగా 2022%--%23 విద్యాసంవ త్సరంలో 83 మందికి ఉచిత సీట్లు కేటాయించగా 55 మంది మాత్రమే చేరారు. జిల్లాలో ఒకటో తరగతి నుంచి ప్రాథమిక తరగతులు నిర్వహి స్తున్న ప్రైవేటు పాఠశాలలు 360 ఉన్నట్లు జిల్లా విద్యా శాఖవర్గాలు వివరించాయి. ఒక్కో సెక్షన్‌కు 40 మంది విద్యార్థులు చొప్పున ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. కొన్ని పెద్ద స్కూళ్లలో రెండు, అంతకంటే ఎక్కువ సెక్షన్లు ఉంటాయి. ఆ దామాషా ప్రకారం 25 శాతం సీట్లకు ఒకటో తరగతిలో అడ్మిషన్లు ఇవ్వడానికి ప్రైవే టు ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో సెక్షన్‌ను(10 సీట్లు) చొప్పున ప్రామాణికంగా తీసుకున్నా కనీసం 3,600 సీట్లను కేటాయించాల్సి ఉంటుంది. కాగా ఈ ఉచిత అడ్మిషన్లపై జిల్లాకు సంబంధించి కేటాయించాల్సిన సీట్లు, ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల వివరాలపై అధికారిక స్పష్టత లేదు. జిల్లావిద్యాశాఖ వద్ద పూర్తి స్థాయిలో వివరాలు లేకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఒకటో తరగతిలో ఉచిత అడ్మిషన్లకు అంది న దరఖాస్తుల నుంచి రాష్ట్రస్థాయిలోనే సమగ్రశిక్ష ఉన్నతాధికారులు లాటరీ విధానంలో పిల్లలను ఎంపికచేస్తున్నారు. ఇక ప్రస్తుత విద్యాసంవత్సరం (2025%--%26)లో ఇప్పటివరకు 154 ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలోకి ఉచిత అడ్మిషన్ల కింద తొలివిడత లాటరీలో సీట్లు ఖరారైన 392 మంది పిల్లల్లో తుదిగడువు ముగిసేనాటికి 286 మంది వారికి కేటాయించిన పాఠశాలల్లో చేరారు. తాజాగా శుక్రవారం రాత్రి విడుదల చేసిన రెండోవిడత లాటరీ ప్రవేశాల్లో మరో 69 ప్రైవేటు స్కూళ్లను జోడించి 134 మంది పిల్లలకు ఉచిత అడ్మిషన్లు కల్పించగా, వీరంతా రాగల వారం రోజుల వ్యవధిలో ఆయా పాఠశాలల్లో చేరాల్సి ఉంటుందని గడువు విధించారు. ప్రైవేటు విద్యాసంస్థలను మూడు కేటగిరీలుగా.. బడ్జెటరీ, ప్రైవేటు/కార్పొరేట్, ఒకే పేరుతో బహుళప్రాంతాల్లో నిర్వహించే బ్రాండెడ్ పాఠశాలలుగా వర్గీకరిస్తుండగా, వీటిలో ప్రైవేటు, బ్రాండెడ్ పాఠశాలలు 25 శాతం సీట్లకు ఉచిత అడ్మిషన్లను ఇచ్చేందుకు నిరాకరిస్తున్నట్టు సమాచారం.

**అడ్మిషన్లకు ఇరువైపులా అడ్డంకులివే...** క్షేత్రస్థాయి సమస్యలు నాలుగేళ్లుగా పరిష్కారం కావడం లేదు. ఉచిత అడ్మిషన్ల కింద ప్రవేశాలు పొందిన విద్యార్థులకు బోధించినందుకు ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం గత మూడేళ్లలో ఇంతవరకు నయాపైసా రీయింబర్స్ చేయకపోవడంతో పలు ప్రైవేటు విద్యాసంస్థలు 25 శాతం ఉచిత అడ్మిషన్ల పట్ల నిరాసక్తత వ్యక్తం చేస్తున్నాయి. ఇదే విషయాన్ని ఎత్తిచూపుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం గమనార్హం. ఇలా జిల్లా విద్యాశాఖకు పిల్లల తల్లిదండ్రుల నుంచి అందుతున్న ఫిర్యాదులను సంబంధిత మండల ఎంఈవో, డీఈవోల ద్వారా ఫోన్లు చేయించి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారు. ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తున్నట్టుగానే ప్రభుత్వం ప్రాథమిక తరగతుల్లో ఉచిత సీట్లకు అడ్మిషన్లు పొందిన పిల్లల ఫీజులను యాజమాన్యాలకు చెల్లించాలని కోరుతున్నాయి. అడ్మిషన్ల మార్గదర్శకాలప్రకారం ఒకటో తరగతిలోకి అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థి కుటుంబ పెద్ద(తల్లిదండ్రులు) నివసించే సచివాలయానికి ట్యాగ్ అయిఉన్నందున, సచివాలయ పరిధిలో 1%--%3 కిలోమీటర్ల దూరంలోని ప్రైవేటు ప్రాథమిక పాఠశాలలకు మాత్రమే ఐఛికాలను ఇవ్వాల్సి ఉంటుంది. అంతకుమించి దూరంలో తల్లిదండ్రులు ఆసక్తి కనబరిచే ప్రైవేటు పాఠశాలలు ఉన్నప్పటికీ వాటిలో పిల్లలను చేర్చేందుకు ఆప్షన్ ఇవ్వడానికి సాంకేతికంగా అవకాశం లేదు. ఇక తల్లికి వందనం ఆర్థికసాయం రూపేణా ఈ ఏడాది కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా పరిమితులు లేకుండా ప్రతీ ఒక్కరికీ రూ.13వేలు చొప్పున తల్లి బ్యాంకు ఖాతాకు నగదు జమ చేయడంతో, అవే డబ్బులకు తమకు అనుకూలమైన, అందుబాటులోవున్న ప్రైవేటు పాఠశాలలో చేర్పించడానికి పేరెంట్స్ మక్కువ చూపుతున్నారన్న వాదనా లేకపోలేదు. మరోవైపు ఉచిత అడ్మిషన్ అనేది కేవలం ఫీజు చెల్లింపు నుంచి ఊరట మినహా, మిగతా వస్తువులైన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, బూట్లు, టై, తదితర విద్యాసామగ్రినంతా డబ్బులు వెచ్చించి కొనుగోలు చేసుకోవాల్సిందేనన్న షరతులవల్ల ఉచిత అడ్మిషన్లకు తల్లిదండ్రులు అంతగా మొగ్గు చూపడంలేదు.

# సీసీఆర్ కార్డులు ఎప్పుడిస్తారో?

జిల్లాలోని కౌలు రైతులు పంట సాగుదారు హక్కు కార్డులకు (సీసీఆర్) నోచుకోవడం లేదు. ఇప్పటి వరకు 25 శాతం మందికి కూడా ఈ కార్డులు అందలేదు. సాంకేతిక సమస్యల కారణంగా సీసీఆర్ కార్డుల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో కౌలు రైతులు ప్రభుత్వ పథకాలు, రాయితీలకు దూరమవుతున్నారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ పథకం అందని ద్రాక్షగా మిగులుతుందేమోనని వారు ఆందోళన చెందుతున్నారు.

**జిల్లాలో పరిస్థితి..** ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలు పొందాలంటే ప్రతి కౌలు రైతుకూ సీసీఆర్ కార్డు ఉండాలి. ఈ కార్డు కాల పరిమితి 11 నెలలు ఉంటుంది. కాల పరిమితి పూర్తయిన వెంటనే మరలా వాటిని పునరుద్ధరించుకోవాలి. లేదంటే ప్రభుత్వ గుర్తింపును కోల్పోయినట్లు అవుతుంది. అయితే, ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినప్పటికీ ఇప్పటి వరకు జిల్లాలో 25 శాతం మందికి కూడా సీసీఆర్ కార్డులు జారీ కాలేదు. జిల్లాలో 656 రైతు సేవా కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 9,800మంది కౌలు రైతులు ఉన్నారు. వీరిలో ఇప్పటి వరకు ఎల్‌పీఎం ప్రాతిపదికన 278 మందికి, సర్వే నెంబర్ల ఆధారంగా 1,802 మందికి మొత్తం 2,080 మందికి సీసీఆర్ కార్డులను అధికారులు జారీ చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం కంచిలి మండలంలో 186 మంది కౌలు రైతులకు గాను 111 మందికి, ఇచ్ఛాపురం మండలంలో 149 మందికి గాను 18 మందికి, కవిటి మండలంలో 327 మందికి గాను 246 మందికి, సోంపేట మండలంలో 396 మందికిగాను 108 మంది కౌలు రైతులకు మాత్రమే గుర్తింపు కార్డుల మంజూరు చేశారు. పలాస డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో 1,428 మంది కౌలు రైతులు ఉండగా 558 మందికి మాత్రమే కార్డులు ఇచ్చారు. టెక్కలి, నరసన్నపేట, శ్రీకాకుళం, రణస్థలం, కొత్తూరు డివిజన్లలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అత్యల్పంగా శ్రీకాకుళం మండలంలో 91 మంది కౌలు రైతులకే సీసీఆర్ కార్డులు మంజూరు చేశారు. ఇప్పటికైనా అధికారులు కౌలు దారులను గుర్తించి, వారికి సాగు హక్కు పత్రాలను మంజూరు చేయాల్సిన అవసరం ఉంది.

**సాంకేతిక సమస్యలతో ఇబ్బందులు**ల్ల సాంకేతిక సమస్యల కారణంగా కౌలు రైతులకు సీసీఆర్ కార్డులు మంజూరు కావడం లేదు. గత వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన భూ సర్వే లోపభూయిష్టంగా ఉంది. ఒకే ఎల్‌పీ నెంబర్లకు రెండు వేర్వేరు భూ యజమానులకు ఇచ్చారు. అలాగే, భూ యజమాని ఆధార్‌కార్డును తప్పుగా నమోదు చేయడం, ఒకరి భూమికి వేరొకరి ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేయడం వంటి సమస్యల కారణంగా ప్రస్తుతం సీసీఆర్ కార్డుల మంజూరు ఆలస్యమవుతోందని అధికారులు చెబుతున్నారు. ఈ తప్పులను సరిదిద్దితే తప్ప, కార్డుల మంజూరు పూర్తికాదనేది స్పష్టమవుతోంది.

**కౌలు గుర్తింపు కార్డుతో ప్రయోజనాలివే..** కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఉంటే అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం అందుతుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లో తమ పంటలను నేరుగా విక్రయించుకోవచ్చు. బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చు. ప్రక ృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతింటే వారికి నష్ట పరిహారం, బీమా సదుపాయం అందుతుంది. ఎరువులు, విత్తనాలపై ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు సైతం వర్తిస్తాయి.

**సాగు కోసం అప్పు చేశా** ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నా. ఇంతవరకు దాని గురించి ఎటువంటి సమాచారం లేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. మూడు ఎకరాల భూమి కౌలుకు సాగు చేస్తున్నాను. పెట్టుబడుల కోసం మళ్లీ అప్పులు చేశా. ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించాలి.

## ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ను కలిసిన మహిళా సంఘాల ప్రతినిధులు

**హుజురాబాద్ టౌన్ ( పల్లె వెలుగు:** జూన్ 21 ఈరోజు హుజురాబాద్ పట్టణానికి విచ్చేసిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ను హుజురాబాద్, జమ్మికుంట, సైదాపూర్ ప్రాంతాలకు చెందిన పలువురు మహిళ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలను, ప్రజా సమస్యలను వారి ద ృష్టికి తీసుకువచ్చారు. ఈ సందఠరేగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా సహకరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాము, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ప్రణయ్, ఉపాధ్యక్షులు లతారెడ్డి, సీనియర్ పాత్రికేయులు పరకాల సమ్మయ్య గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి బూర ముక్తేశ్వర్, మహిళా సంఘాల ప్రతినిధులు స్వరూప, దేవేంద్ర, సరిత, మంజులారాణి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# 'యోగాంధ్ర'పై జగన్ విమర్శలు...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష‘త్మకంగా, గిన్నిస్ రికార్డు స్థాయిలో చేపట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమంపై వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం ప్రజల డబ్బు వ ృథా చేస్తున్నారంటూ జగన్ చేసిన ఆరోపణలను చంద్రబాబు తిప్పికొట్టారు. విశాఖలో శనివారం ఆయన ఈ విషయంపై స్పందించారు. "కొన్ని సందరాల్లో కొందరి గురించి మాట్లాడటం కూడా అనవసరం. రుషికొండ ప్యాలెస్ నిర్మాణం కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన వ్యక్తులు ఇప్పుడు ఇలాంటి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉంది" అని చంద్రబాబు విమర్శించారు రాష్ట్ర ప్రతిష‘ను దెబ్బతీసేలా, కలుషితం చేసేలా ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. "ఇలాంటి భూతాన్ని (ప్రజలను తప్పుదోవ పట్టించే వారిని ఉద్దేశించి) ఎలా నియంత్రించాలో ప్రజలకు వివరించి వారిని చైతన్యపరుస్తాం" అని చంద్రబాబు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం కూడా తన వంతు సహకారం అందించిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. "యోగాంధ్ర కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.75 కోట్లు కేటాయించింది. ప్రజల శ్రేయస్సు కోసమే ఈ కార్యక్రమం చేపట్టాం" అని చంద్రబాబు వివరించారు. ప్రజల ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో మేలు చేస్తుందని, అలాంటి కార్యక్రమాలపై అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# విశాఖకు విశ్వఖ్యాతి

జామున రెండు గంటలకు లేచి ఇలాంటి కార్యక్రమాలకు వెళ్లాలంటే...ఎందుకు వచ్చిన తిప్పలు అని ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తారు. కానీ నగర ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కలిగిన పెద్దలు, పిల్లలు, విద్యార్థులు, యువత ప్రత్యేక ఆసక్తితో బీచ్‌కు స్వఛరేదంగా తరలివచ్చారు. కార్యక్రమం చివరి వరకు ఉండి వెళ్లారు. యోగాతో జీవనశైలి మార్చుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయనే విశ్వాసం ప్రతి ఒక్కరిలో కలిగింది. ఇది నిజంగానే ఒక ప్రజా ఉద్యమంలా అందరికీ చేరువైంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, పోలీసులు అందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గిరిజన విద్యార్థులు తమ వంతు సహకారం అందించారు.

# ఉప్పొంగిన యోగసంద్రం

శనివారం 'అంతర్జాతీయ యోగా దినోత్సవ' వేడుక సంరంభంగా జరిగింది. ప్రధాని మోదీ పాల్గొన్న ప్రధాన కార్యక్రమం విశాఖలో ఆహ్లాదకర వాతావరణంలో అట్టహాసంగా సాగింది. గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు యోగాసనాలు వేశారు. విశాఖ రామక ృష? బీచ్ నుంచి భీమిలి దాకా సుమారు 30 కిలోమీటర్ల పొడవునా, తీరం వెంబడి 3 లక్షల మందికిపైగా ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గతంలో సూరత్‌లో 1.47 లక్షల మందితో నిర్వహించిన యోగా రికార్డును బద్దలు కొట్టారు. తూర్పు తీరంలో యుద్ధ నౌకలపై నావికుల నుంచి, మారుమూల గ్రామాల్లోని బడి పిల్లల దాకా... మైదానాలు మొదలుకొని రహదారుల దాకా ఊరూవాడా యోగమంత్రం జపించారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మందికిపైగా యోగా చేశారు. 'యోగాంధ్ర' విజయవంతంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. అదుతేమైన ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించారు. మొత్తానికి నెలరోజుల ప్రణాళిక, వారం రోజుల పకడ్బందీ కార్యాచరణ ఫలించింది. 'యోగాంధ్ర' ఘనంగా విజయవంతమైంది!

# జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం...

**విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టి కి వస్తె వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియ చేయండి.**


**మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.**

**జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి**



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 21:** సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి అన్నారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరేన్స్ సమావేశ మందిరం లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర?యాలు తీసుకున్నారు. ఈ సందఠరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు అంకితభావంతో అధికారులు క ృషి చేయాలని, ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు కటుదిటమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, జిల్లా లో ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని, ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని, విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు ద ృష్టి కి వస్తె వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 , కు తెలుపాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం పోస్టర్ను ఆవిష్కరించారు.

# వైద్యులకు అసాధ్యం.. తల్లి అనుగ్రహంతో సాధ్యం !



**పల్లె వెలుగు స్పెషల్ న్యూస్ ( జూన్ 21)** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలోని ముసలమ్మ తల్లి ఆలయం మరోసారి తల్లి మహిమను చాటిచెప్పింది. సంతానం కోసమై ఏళ్ల తరబడి తపించిన దంపతుల జీవితంలో గుంజేడు ముసలమ్మ తల్లి వెలుగు నింపింది. సంతానం కోరికతో బాధపడుతున్న జంట కోరికను తల్లి తీరుస్తూ, వారి జీవితాల్లో ఆనందం నింపింది. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం సాయినిపల్లి గ్రామానికి చెందిన తోలెం ప్రభాకర్, కవిత దంపతులు ఎన్నో సంవత్సరాలుగా సంతాన సౌభాగ్యం కోసం తపించారు. వైద్యుల వద్ద, తాంత్రిక పద్ధతులు, మంత్రశాస్త్రాలు అన్నీ ప్రయోగించారు. కానీ ఫలితం కనిపించలేదు. చివరికి గుంజేడు ముసలమ్మ తల్లిని శరణు కోరారు. గత ఏడాది తల్లి దేవాలయంలో మోకాల పై ప్రదక్షిణలు చేస్తూ తల్లిని కోరుకున్నారు. "తల్లి, నన్ను కూడా తల్లి కావలెనివ్వు" అంటూ ఆరాధించారు. తల్లి దీవెనతో పాప జననం.. ఆ తల్లి మహిమ చూడండి కొద్దికాలంలోనే కవితకు పాప జన్మించింది. ఇది తమ జీవితంలో అదుతేమైన ఘట్టమని పేర్కొంటూ, ముసలమ్మ తల్లిని దర్శించుకుని, మొక్కులు తీర్చారు. తల్లికి జీవితాంతం రుణపడి ఉంటాం.. పాప తల్లిదండ్రులు మా ఆశ తీరింది.. తల్లికి జీవితాంతం రుణపడి ఉంటాం. మా బిడ్డకు తల్లి పేరు కలిసేలా పేరు పెట్టాం. మా ఇంటికి వెలుగు వచ్చేసింది. ముసలమ్మ తల్లి దీవెన ఉంటే అసాధ్యమన్నదే ఉండదు. ఈ గుడి చుట్టూ ఉన్న శక్తి భక్తులకు జీవిత మార్గం చూపుతుం దని,తల్లిని భక్తితో కొలిస్తే...ఆశలుపండుతాయి.కోరికలుతీరుతాయి అంటూ భక్తులు చెబుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తున్నారు

## యోగ పై రాష్ట్ర ప్రజలకు అవగాహన కలిపించేందుకు ప్రభుత్వం నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించింది...ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆంధ్రప్రదేశ్ ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దెందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు కృషి చేస్తున్నారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు..కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఎంపీ యోగాసనాలు చేసారు..అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు యోగ పై అవగాహన కలిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగ కార్యక్రమాలు చెప్పటిందన్నారు... యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలాన్నారు..ఆరోగ్యకరమైన జీవన విధానాలకు యోగ మంచి సాధనమని ఎంపీ తెలిపారు... ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కృష? యాదవ్, రఫీక్, సచివాలయం ఉద్యోగులు , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు ...



## గడిగరేవుల సచివాలయం ఆధ్వర్యంలో యోగదినోత్సవ కార్యక్రమం..



**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల జిల్లా** గడివేముల మండలం గడిగరేవుల సచివాలయం పరిధిలోని గడిగరేవుల, తిరుపాడు గ్రామాల సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో గడిగరేవుల గ్రామంలో 11వ అంతర్జాతీయ యోగదినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమలో గ్రామ సర్పంచ్ రాంమోహన్ రెడ్డి టీడీపీ నాయకులు కందిశ్రీవాసులు, రాచమళ్ళ శ్రీనివాసులు, బివిఎన్ రాజు(తిరుపాడు), పంచాయతీ సెక్రెటరీ తులసి గారు మరియు సచివాలయం సిబంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్య, సుసంపన్న, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ కోసం యోగాంధ్ర







## రాష్ట్రంలో అత్యధికంగా కర్నూలు జిల్లాలో 12.76 లక్షల మంది యోగాంధ్రలో రిజిస్ట్రేషన్ జిల్లాలో విజయవంతంగా యోగాంధ్ర కార్యక్రమం ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆరోగ్య, సుసంపన్న, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అధికారులు,యోగభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా మరియు సంపన్నంగా ఉండాలన్నది ముఖ్యమంత్రి గారి ఉద్దేశం అన్నారు..అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ముందుగా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిందన్నారు.. అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మన రాష్ట్రం ఒక రికార్డును సృష్టించిందన్నారు...రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల 39 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటే అందులో అత్యధికంగా కర్నూలు జిల్లా నుండి 12 లక్షల 76 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయగలిగామన్నారు..నెలరోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగస్తులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.. దాదాపుగా 5 వేల 287 సెంటర్ లలో శిక్షణ కార్యక్రమాలను ఇచ్చామన్నారు.. జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో యోగా కు సంబంధించిన పోటీలు నిర్వహించామని, జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలో కూడా పోటీలలో పాల్గొన్నారని, పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు..

థిమాటిక్ యోగా కార్యక్రమంలో భాగంగా జూన్ 17 వ తేదీ కర్నూల్ అవుట్డోర్ స్టేడియంలో 5 వేల మందితో ఇదే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు... అదే విధంగా 3 పర్యాటక ప్రదేశాలలో కూడా 2 వేల 300 మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు.. గ్రామ సచివాలయ సిబ్బంది నుండి జాయింట్ కలెక్టర్ వరకు అందరూ నెల రోజుల పాటు కృషి చేశారని, కలెక్టర్ ఈ సందరరేగా వారందరికీ అభినందనలు తెలిపారు. అలాగే యోగా మాస్టర్లు కూడా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేశారని కలెక్టర్ అభినందించారు.. యోగాను ఆపకుండా, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు..యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క పౌరుడు సర్టిఫికెట్ ను తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు... కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులు,మహిళలు, అధికారులు అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.. అనంతరం 3 వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వరా?ంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలెక్టర్ అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి మొక్కలు అందచేశారు.. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,విద్యాసంస్థల అధినేత కె.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు..

# గౌరు రక్షణ జెండా ఆవిష్కరణ"

## నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు జిల్లా బ్యూరో** ల బళ్ళారి చౌరస్తా నందు మోటార్ వర్కర్స్ యూనియన్ (4 వీలర్ ) వారి ఆధ్వర్యం లో నూతన "గౌరు రక్షణ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి పాల్గొన్నారు. అలాగే గౌరు వెంకట రెడ్డి మాట్లాడుతూ కారు నడపేటప్పుడు చాలా జాగ్రత్తగా వెళ్లాలని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మనకోసం మన కుటుంబ సభ్యులు ఉన్నారని డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్టు ధరించాలని తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణఉపాధి హామీ పథకం కూలీల సమస్యల పరిష్కారానికి 23 జరుగు ధర్నాను జయప్రదం చేయండి.

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం. బి కే ఎం యు.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** జిల్లాలో ఉపాధి హామీ పనిచేస్తున్న కార్మికులకు సరైన సౌకర్యాలు కల్పించి బకాయి డబ్బులను బ్యాంకులలో జమ చేయాలని, ఉపాధి హామీలు జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం బి కే ఎం యు ఆధ్వర్యంలో జూన్ 23 జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, జిల్లా నాయకులు కె భాస్కర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

**ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ** జిల్లాలో పలు మండల. గ్రామాలలో ఉపాధి కార్మికులకు సరైన సౌకర్యం లేకపోవడంతో పలు ప్రమాదాలకు గురవుతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం వారికి సరైన సౌకర్యాలు కల్పించడంలో చర్య చేపట్టడం లేదని వారికి రావలసిన కూలీలు కూడా ఈ సరైన సమయంలో వేయకుండా వాటిని ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు వాడుకోవడం జరుగుతుందని అన్నారు .వారు పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కకుండా పోతుందని ఇలాంటి అనేక సమస్యలపై జూన్ 23 న సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ , సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని అన్నారు. జిల్లాలోని ఉపాధి హామీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

# నంది గ్రూప్ సంస్థల ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. జూన్ 21 . పల్లె వెలుగు** ):అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 సందరరేగా "ఒకే భూమి %--% ఒకే ఆరోగ్యం" అనే ఈ సంవత్సరపు గ్లోబల్ థీమ్‌కు అనుగుణంగా, మా ప్లాంట్ ప్రాంగణంలో విశేషంగా యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన విషయాన్ని మేము గర్వంగా పంచుకుంటున్నాము.ఈ కార్యక్రమం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంతోపాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రేరేపించడంలో, ఉద్యోగుల మధ్య మరియు పరిసర ప్రాంతాల ప్రజల మధ్య ఐక్యతను బలపరచడంలో ముఖ్యపాత్ర వహించింది.ఈ కార్యక్రమంలో 400 మందికిపైగా ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా కంపెనీ డైరెక్టర్ సుజలని ఆహ్వానించటం మాకు గౌరవంగా ఉంది. ఆమె తన ప్రేరణాత్మక ప్రసంగంలో, వ్యక్తిగత మరియు వృత్తిపరమైన జీవితాలలో యోగా యొక్క మార్పు తేవగల శక్తిని గురించి పేర్కొన్నారు. యోగా ని ప్రతిరోజూ జీవనశైలిలో భాగంగా మార్చుకోవడం ద్వారా మేము మరింత కేంద్రీకృతమైన, ఒత్తిడి లేని, ఉత్పాదకతతో కూడిన జీవితం గడపవచ్చని ఆమె తెలిపారు. మేనేజ్‌మెంట్ నుండి ఇతర ప్రముఖులు కూడా పాల్గొని తమ మద్దతును వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామిరెడ్డి వంశీ, శేషిరెడ్డి ,మహేశ్వర రెడ్డి,గోపాల్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి ,వెంకట రామిరెడ్డి మరియు మానవ వనరుల విభాగం సిబ్బందిచేత విజయవంతముగా నిర్వహించారు.



# యోగాతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



**నంద్యాల ప్రతినిధి. జూన్ 21 . (పల్లె వెలుగు ):11** వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నంద్యాల పట్టణంలో గల నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు ఘనంగా జరిగింది. యోగ తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని నంద్యాల యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్ జై భారత్ రెడ్డి శనివారం అన్నారు.యోగా చేయడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ మంజునాథ్ రైతు సంఘం నాయకులు మరియు పాఠశాల చైర్మన్ నెరవాటి ఆనంద్ గుప్తా నంద్యాల జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు జై భారత్ రెడ్డి మరియు పాఠశాల గౌరవ డైరెక్టర్ నెరవాటి రోహిత్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజునాథ్ మాట్లాడుతూ యోగా అనేది ప్రతి వ్యక్తికి ఆరోగ్యాన్ని ఇస్తుందని యోగా వలన ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటూ శారీరక దృఢత్వం కలిగి ఉంటారని అన్నారు.ఈ దినము ప్రపంచంలో 175 దేశాలు యోగాను అనుసరిస్తున్నాయని అన్నారు.జయ భారతి రెడ్డి మాట్లాడుతూ యోగా అంటే ఒక జీవన శైలి అన్నారు.ప్రతిరోజు యోగా చేయడం వల్ల విద్యార్థులలో సుజలాత్మక శక్తి పెరుగుతుందని అంతేకాకుండా విద్యార్థులు అన్ని రంగాలలో రాణించగలరని అన్నారు.ప్రతి పాఠశాలలో కనీసం వారంలో ఒక్క రోజైనా యోగా తరగతులు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫరాయ తుల్లా మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం...

## అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా...

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జూన్ 23 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..

జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు**

అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ

%(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.



పల్లె వెలుగు
ఆదివారం 22-06-2025

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శ్రీశైలం మహా క్షేత్రంలో యోగాంధ్ర కార్యక్రమం






**పల్లె వెలుగు శ్రీశైలం** నంద్యాల జిల్లా శ్రీశైలం మహా క్షేత్రంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందరరేగా శ్రీశైలం మహా క్షేత్రంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీశైలం దేవస్థానం లోని చంద్రావతి కళ్యాణ మండపం వద్ద ఈవో శ్రీనివాసరావు పెద్ద ఎత్తున నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందరరేగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ఐదు చోట్ల పెద్ద ఎత్తున యోగేంద్ర కార్యక్రమాలను నిర్వహించారు వాటిలో ప్రధానంగా శ్రీశైలం మహానంది అహోబిలం బెలూన్ గుహలు పెచ్చెర్ల వంటి ప్రదేశాల్లో యోగేంద్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. శ్రీశైలంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన కార్యక్రమంలో 1500 మందికి పైగా యోగేంద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు ఈరోజు చంద్రావతి కళ్యాణ మండపంలో పెద్ద ఎత్తున సిబ్బంది అధికారులు స్థానిక ప్రజలు సేవాకర్తలు పాఠశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఆసనాలను వేశారు.



# యోగం అంటే కలయిక

### శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ భరద్వాజ శర్మ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 21 :** యోగ ( యోగం) అంటే కలయిక, ( కలుపుటం, కలసిపోవటం, కలుపుకొనడం ) అని అర్థమని శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ చిట్టిబోట్ల భరద్వాజ శర్మ అన్నారు. 11వ అంతర్జాతీయ దినోత్సవం సందరరేగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామంలో యోగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా శర్మ మాట్లాడుతూ మనసు బుద్ధి అనే ఇంద్రియ సంధాన ధ్యాన యోగ క్రియ అనుసరించి సర్వేంద్రియాలపై సమస్త శరీరాన్ని నియంత్రణ శక్తి సమన్వయ సాధన యే యువకియా అని అన్నారు. యోగోపాసన, యోగ శాస్త్ర సిద్ధాంతం లక్ష్యం. యోగ ప్రపంచ దినోత్సవ కార్య చరణాధ్య ప్రధాన రథసారధి భారత ప్రధాని నరేంద్ర మోడీకి అందరి కంటే ముందే అందిపుచ్చుకునే దీరాభ్యుదయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యశర్మ లో ప్రధాన పాత్ర పోషించిన నారా లోకేష్ కు బిజెపి పురందేశ్వరి కి శర్మ కృతజ్ఞతలు తెలియజేశారు. యోగ కార్యక్రమానికి సహకరించి శ్రీశైలం నియోజకవర్గం నాయకత్వం వహిస్తున్న బుడ్డ రాజశేఖర్ రెడ్డి కి అధికార ప్రతినిధులకు అందరికీ శర్మ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు సచివాలయ సిబ్బంది మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చలమయ్య తదితరులు పాల్గొన్నారు.


## పేద విద్యార్థినికి ఆర్థికలి సహాయం.

**బేతంచెర్ల జూన్ 21 (పల్లె వెలుగు**

శ్రీ సరస్వతి శిశు మందిరం, హైస్కూల్ ,( శ్రీ నగర్ కాలనీ నందు 10 వ తరగతి చదువు తున్న "వనమాలి సుమిత్ర " అనే బాలిక తన బాల్యం లోనే తల్లి దండ్రులను కోల్పోయింది. బాగా చదివి డాక్టర్ కావాలన్నదే ఆ బాలిక కల.ఆర్థిక ఇబ్బందుల వలన ఆ బాలిక చదువు ఆగి పోకూడదని,అమెరికా లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్న రమేష్ కుమార్ పది వేల రూపాయలు ఆర్థిక సహాయం,లైఫ్ యువనేత్ర సేవా సమితి ద్వారా అందించారు. పాఠశాల వైస్ ప్రెసిడెంట్ యం.మధు మోహన్ రెడ్డి ఆ బాలికకు ప్రతి సంవత్సరం ఐదు వేల రూపాయలు సహాయంలి చేస్తానని ప్రకటించారు. శ్రీ సరస్వతి శిశు మందిరం శ్రీ నగర్ కాలనీ యందు జరిగిన ఈ కార్యక్రమం లో పాఠ శాల కమిటీ వైస్ ప్రెసిడెంట్ యం.మధు మోహన్ రెడ్డి, కమిటీ సెక్రటరీ ఎస్. మద్దిలేటి స్వామి, ట్రె జరర్ మాణిక్యం మరియు యువ నేత్ర సమితి సభ్యులు బ్లడ్ శ్రీను, అక్బర్ హుస్సేన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల అకాడమి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవము.






**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో జూన్ 21 వ తేదిన శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవంను ఘనముగా జరుపుకోవడము జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత పాల్గొని మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన అదుతేాలలో యోగ ఒకటి మనీషి శారీరిక, మానసిక ప్రశాంతతకు మరియు ఆరోగ్యానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అందుకే ప్రపంచంలోని అనేక దేశాలు యోగ దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. యోగ అనే పదం సంస్కృత పదమైన ఎజా అనే పదం పుట్టిందని, ఎజా అనగా దేనినైనా ఏకము చేయగలగడము అని అర్థం అన్నారు. ఆసనం అనగా సంస్కృతంలో భంగిమ అని అర్థం అని,ఈ రెండిటిని కలిపి యోగాసనం మనసును, శరీరాన్ని ఏకం చేసి, అధ్యత్మకంగా ప్రశాంతతను కలిగించేదే యోగ అన్నారు. 2025 వ సంవత్సరపు యోగ ధీమ్ ఏమనగా ఒక భూమికి యోగ ఒక ఆరోగ్యం అనగా మనిషి ఆరోగ్యానికి మరియు భూమికి మధ్య గల సంబంధాన్ని జాగ్రత్తగా చూసుకోవడము అని అర్థము అని తెలియజేశారు.

## శిక్షకుడు లేక ఉపాధి కూలీల ఎదురుచూపులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 21** : యోగా శిక్షకుడు లేక ఉపాధి కూలీలు ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి మండల కేంద్రమైన బండి ఆత్మకూరులో శనివారం జరిగింది. 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా బండి ఆత్మకు చెందిన ఉపాధి కూలీలు మఠంపేటలోని ప్రాథమిక పాఠశాల వద్ద యోగా చేయడానికి దాదాపు 40 మంది దాకా వేచి ఉన్నారు. అయితే వీరికి శిక్షకుడు లేకపోవడంతో దాదాపు గంటసేపు ఉపాధి కూలీలందరూ అక్కడే తిష్ట వేసి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి ఉపాధి కూలీల వద్దకు చేరుకున్నారు. తను అందరికీ యోగా శిక్షణ ఇస్తానని అందుకు అందరూ సహకరించాలని కోరగా అందుకు ఉపాధి కూలీలు సమ్మతించారు. ఉపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి అందరికీ వివిధ రకాల ఆసనాలను ధ్యానం కార్యక్రమాలను ఉపాధి కూలీల చేత చేయించారు. ఎందుకు ఉపాధి కూలీలందరూ ప్రధాన ఉపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామ గ్రామాన స్వచ్ఛ దివస్ స్వచ్ఛ్ ఆంధ్ర తో పాటు యోగా దినోత్సవం



**పల్లె వెలుగు జూన్ 21 :** గ్రామ గ్రామాన స్వఛే ఆంధ్ర స్వఛే దినోత్సవం పాటు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బండి ఆత్మకూరులో స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ తాసిల్దార్ పద్మావతమ్మ, పశువైద్యాధికారి అనూష, కార్యదర్శి అక్బర్ తో పాటు సచివాల సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ మేరకు ఉపాధి కూలీలు ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. లింగాపురం గ్రామంలో మండల విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం విద్యార్థుల్లో చేత చేయించారు. గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టర్ వసుధా రెడ్డి ఉపాధి కూలీల చేత యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగార్జున తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కంచర్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ప్రతినిత్యం యోగా చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను గురించి ప్రజలకు ఉప సర్పంచ్ వివరించారు. ఈ సందరరేగా పలు ఆసనాలను వేశారు. పార్నపల్లి గ్రామపంచాయతీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దస్తగిరి తోపాటు గ్రామ సర్పంచ్ షబ్బీర్ ఆధ్వర్యంలో స్వఛే ఆంధ్ర స్వఛే దినోత్సవం పాటు యోగ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా ఎంపీడీవో దస్తగిరి మాట్లాడుతూ ప్రజలు ప్రతిరోజు యోగాను చేయడం వల్ల అన్ని రుగ్మతలు దూరం అవుతాయని మానసిక ప్రశాంతత లభిస్తుందని, మనసు ఎంతో చైతన్యవంతంగా ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి యోగ వల్ల ఒత్తిడి దూరమవుతుందని ప్రజలు ఈ విషయాలను గుర్తించి ప్రతిరోజు ప్రజలు యోగాను సాధన చేయాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

## విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్

కుప్పం : బీసీ ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. యోగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఏంటంటే, జూన్ 21 ఉత్తరార్థ గోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న దినములని, అందుకే ఆరోజు యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. యోగ మానసిక సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. ప్రతిరోజు యోగాభ్యాసం చేయడం వలన మనిషికి ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉంటారన్నారు. యోగాలో కొన్ని ఆసనాలు చేయడం ద్వారా ఎముకలు శక్తివంతంగా మారుతుందని పేర్కొన్నారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సునీల్ రాజ్ మాట్లాడుతూ... యోగాలో ప్రాణమయం చాలా ముఖ్యమైందని అన్నారు. దీనివల్ల విద్యార్థులకు జ్ఞాపకశక్తి ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు.






### నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు.

**పల్లె వెలుగు నంద్యాల.** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా భారతీయ జనతా పార్టీ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు చేస్తున్నటువంటి యోగ డే కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు తెలిపారు. యోగ డే సందరరేగా నంద్యాలలోని వెంకటేశ్వర విద్యా మందిర్. ఆవరణంలో యోగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటేశ్వర విద్యా మందిర్ అధినేత వెంకట్ రాముడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేడ మురళి , డాక్టర్ ఇంటి ఆదినారాయణ , యోగ కన్వీనర్ నిమ్మకాయల సుధాకర్ , మూడవ పట్టణ అధ్యక్షుడు లక్ష్మీ రెడ్డి పాల్గొనడం జరిగింది. నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచిమధు మాట్లాడుతూ యోగ అనేది ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్నిస్తుందని, యోగ వలన ప్రతి ఒక్క మనిషి ఆరోగ్యంగా జీవించగలడు, యోగ చేయడం వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం కలిగి విద్యార్థులు మంచి ఉన్నత స్థితికి చేరవచ్చు అన్నారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు నరేంద్ర మోడీ అని, మోదీ పిలుపుమేరకు ప్రపంచంలో ని 175 దేశాలు యోగాను అనుసరించడం జరిగిందని తెలిపారు. యోగా అంటే శ్వాస మీద ధ్యాసే కాదు, యోగా అంటే వ్యాయామమే కాదు , యోగా అంటే ఒక జీవనశైలి అని జిల్లా అధ్యక్షుడు అభిరుచిమధు మాట్లాడడం జరిగింది . కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ఎర్రమల బాలముని , రమణ తదితరులు అంతర్జాతీయ యోగ డే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ప్రక్రియ అనునిత్యం కావాలి.



### జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న 9 లక్షల మంది. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల.** మానవ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా ప్రక్రియను అనునిత్యం భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా విశాఖపట్నం నుంచి లైవ్ ద్వారా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి యోగాంధ్ర కార్యక్రమాన్ని వీక్షిస్తూ యోగా ప్రోటోకాల్ ప్రకారం జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు?చరణ్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, జిల్లాస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు భారీ సంఖ్యలో దాదాపు 5500 మంది హాజరై యోగాసనాలు వేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మే 21 నుండి ఈనెల 21 వరకు జిల్లా వ్యాప్తంగా యోగాకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టమన్నారు. జిల్లా వ్యాప్తంగా 5500 ప్రదేశాల్లో దాదాపు 9 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశారని కలెక్టర్ తెలిపారు. పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయిన ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పతంజలి, రామచంద్ర మిషన్, యోగా చైతన్య మండలి తదితర సంస్థల నుండి యోగా శిక్షకులచే గ్రామ, మండల స్థాయిల్లో అనేకమందికి శిక్షణ ఇచ్చి యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరి చేత యోగాసనాల వేయించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన మాస్టర్ ట్రైనర్ల బృందాలకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. రెవెన్యూ మున్సిపల్, మెడికల్ , ఆయుష్ శాఖలు గత నెల రోజుల నుండి యోగ విన్యాసాలలో అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు నిర్వహించే పనులు ఆన్లైన్లో నమోదు చేస్తూ ఎప్పటికపుడు ఫోటోలను అప్లోడ్ చేశారన్నారు. యోగా కార్యక్రమం పై జిల్లాస్థాయిలో వివిధ రకాల పోటీలను నిర్వహించామన్నారు. మన జిల్లాలో తయారుచేసిన వీడియోకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. అలాగే బనగానపల్లి బృందం తయారుచేసిన స్క్రిప్టుకు రాష్ట్ర స్థాయిలో మూడవ బహుమతి వచ్చిందన్నారు. యోగాంధ్రపై ఆరు ఉత్తమ గేయాలను అప్లోడ్ చేశామన్నారు. యోగేంద్ర కార్యక్రమంలో విజయదుర్గ బృందం వారు భారత ప్రధానమంత్రి మనకి బాత్ కార్యక్రమంలో ప్రశంసా పత్రం అందుకున్నారన్నారు. అలాగే ఆజాద్ కి అమృత్ మహోత్సవంలో వారు రాసిన కవితకు



ఆరు లక్షల బహుమతి అందుకున్నారన్నారు. ఎంతోమంది ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని "హెల్తీ - వెల్తీ" గా చూడాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనను ప్రజలలోకి తీసుకెళ్లడానికి జిల్లా యంత్రాంగమంతా కృషి చేసిందన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాత్రికేయులు, మీడియా ప్రసార మాధ్యమాలు జిల్లా యంత్రాంగానికి ఎంతో సహకరించారని ఈ సందరరేగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం యోగా గురువులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, మునిసిపల్ కమిషనర్ శేషన్న, ఆయుష్ శాఖ సీనియర్ మెడికల్ అధికారి డా. యశోధర, ఆర్డీఓ విశ్వనాథ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు,



పోలీసు అధికారులు, యోగా గురువులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ డి పి ఐ పార్టీ 17వ ఆవిరావే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన నంద్యాల ఎస్ డి పి ఐ.





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ) 17వ ఆవిరావే దినోత్సవ వేడుకలు అసెంబ్లీ అధ్యక్షులు వి. హనీఫ్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల జిల్లా ఎస్ డి పి ఐ అధ్యక్షులు మణిహారం హనీఫ్ పార్టీ పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా, అసెంబ్లీ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నంద్యాల గాంధీ చౌక్ లో ఎస్ డి పి ఐ కార్యకర్తల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో ఎస్ డి పి ఐ నాయకులు మరియు కార్యకర్తలు నంద్యాల యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ సామాజిక బాధ్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ ఎస్ డి పి ఐ పార్టీ 16 సంవత్సరాల విజయయాత్రను పూర్తి చేసుకుంది. 'ఆకలి నుండి స్వేఛ్ఛ%--% భయం నుండి స్వేఛ్ఛ అనే నినాదంతో భారతదేశవ్యాప్తంగా ఎస్ డి పి ఐ వ్యాపించింది. సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి, మరియు నిజమైన ప్రజాస్వామ్యం కోసం ఈ పార్టీ కట్టుబడి ఉంది" అని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ జిల్లా అసెంబ్లీ నాయకులు సుల్తాన్,అమీర్ ముల్లా, అబ్దుల్ కలాం ,సమీఉల్లా,కరిముల్లా ,మజీద్ ఖాన్,సులేమాన్, జిలాన్ భాష,నూరుల్లా,అక్తర్ హుస్సేన్,కరిముల్లా,పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం ను నిష'గా జరుపుకున్న సంఘమిత్ర చిన్నారులు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణములోని స్థానిక సంఘమిత్ర ఆవాసంలో "అంతర్జాతీయ యోగా దినోత్సవం" నిష'గా జరుపుకోవడం జరిగింది. 'యోగా' ఆవాస దైనందినిలో ఒక ప్రధాన భాగం. ఆవాసంలో కాని బయట కాని మన చిన్నారులు ఏ ప్రదర్శన ఇచ్చినా అందులో ప్రధాన ఆకర్షణగా నిలిచేది యోగా మాత్రమే. మన చిన్నారులు ప్రతిభ దీనికి ప్రధాన కారణ మైన యోగా శిక్షకు రాలు, ఆవాస కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి వెంకటేశ్వరిని, దైనందిన యోగా అభ్యాసాన్ని పర్యవేక్షిస్తున్న ఆవాస్ ప్రముఖ్ శ్రీ గంగాధర్ కృషిని అథితులు ప్రశంసించారు. యోగాను నిరంతరం, జీవితాంతం ఆచరించి ఆరోగ్యంగా ఉండాలని అతిథులు పిలుపునిచ్చారు. ఈ నాటి కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్, ముఖ్య అతిథి శ్రీ నిచ్చెన మెట్ల సుబ్బరామయ్య, కార్యదర్శి కర్నాటి నాగ సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, కోశాధికారి సముద్రాల నాగ రాజయ్య, కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. ఈసారి జిల్లాస్థాయి యోగా దినోత్సవ కార్యక్రమంలో సంఘమిత్ర చిన్నారులు వేదికపై ఆదర్శ ప్రదర్శనకు ఎన్నుకోబడడం వారి ప్రతిభకు తార్కాణం.

# జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు కానిస్టేబుళ్లతో సమీక్ష సమావేశం నిర్వహణ.

**కేసు నిరూపణ చేసి, నిందితులకు శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుంది. ప్రతి కేసు నిరూపణ చేయుటకు చిత్తశుద్ధితో పనిచేసి, బాధితులకు న్యాయం చేయవలసిన మహత్తర బాధ్యత మీపై ఉన్నది. నిజాయితీగా పనిచేసిన వారికి రివార్డులతో ప్రోత్సహిస్తాం. చట్టాన్ని అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.**




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్ ఆధ్వర్యంలో నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ (ఎస్ బి) మరియు జిల్లా నేర ఘణాంకాల సేకరణ,విశ్లేషణ,నిర్వహణ,సంస్థ (డి సి ఆర్ డి) పోలీసు అధికారుల సమక్షంలో జిల్లాలోని కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిస్టం అధికార సిబ్బందితో స్థానిక పోలీస్ కనారేన్స్ హాల్ నందు పెండింగ్ కేసుల స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసు నమోదు చేయడం, ముద్దాయిలను అరెస్టు చేయడం, చార్జ్ షీటు వేయడం, ఒక ఎత్తు అయితే, కోర్టులో విధివిధానాలను సరిగ్గా పాటించి, కేసును నిరూపణ చేయడంలో కోర్టు కానిస్టేబుళ్లదే కీలకమైన బాధ్యత కావున ప్రతి కేసు నిరూపణ చేయుటకు చిత్తశుద్ధితో పనిచేసి బాధితులకు న్యాయం చేయవలసిన మహత్తర బాధ్యత మీదేనన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్స్ , పాత పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సంబందిత వ్యక్తులకు అందించాలి.గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశాల మేరకు పాత పెండింగ్ కేసుల విచారణ పూర్తి అయ్యేటట్లు గౌరవ కోర్టు వారికి సూచనల మేరకు పనిచేయలన్నారు. పోలీసుల అలసత్వం వలన కోర్టులో విచారణ పెండింగ్ లేకుండా కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ సిస్టం వారు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కేసు నిరూపణ వచ్చే విధంగా దర్యాప్తు అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి, కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేస్తే.. ఆ రికార్డులను కోర్టు కానిస్టేబుళ్లు జాగ్రత్తపరచాలి.కేసు విచారణ సమయంలో సాక్షులు, సాక్షాధారాలు, రికార్డులను కోర్టు కానిస్టేబుళ్లు కోర్టులో పొందుపరచాలన్నారు. దర్యాప్తు అధికారులు కేసు విచారణకు హాజరయ్యేలాగా కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిస్టం వారు బాధ్యతాయుతంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మీ విధులను సమర్థవంతంగా నిర్వర్తించి, కేసులు నిరూపణ చేస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేసి పోలీస్ శాఖ ప్రతిష్టతను ప్రజలలో పెంపొందింపజేయాలని కోర్టు కానిస్టేబుళ్లకు దిశా నిర్దేశం చేశారు. నిజాయితీగా బాగా పని చేసేవారికి రివార్డులు ఇస్తాము అన్నారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పోలీసు అదికారులు హెచ్చరించారు.



## అప్పన్న భూ సమస్య పరిష్కారానికి తగిన కృషి

### ఇప్పటికే మంత్రుల కమిటీ ప్రణాళికలు సిఎం చంద్రబాబు నాయుడు ఘనంగా సత్కరించిన గంట్ల శ్రీనుబాబు



**విశాఖపట్నం, చీఫ్ బ్యూరో జూన్21: పల్లె వెలుగు** సింహచలం దేవస్థానం భూ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పరంగా పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశం అనంతరం సింహచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు యోగాంధ్ర విజయవంతం సందర్భంగా సిఎంకు ప్రత్యేక అభినందనలు తెలిపి శేషవస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా సింహచలం భూ సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల పంచగ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సిఎం దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ దేవాలయ భూముల సమస్యలు సున్నితమైనవిగా పేర్కొన్నారు. అయితే సింహచలం భూములకు సంబంధించి మాత్రం ఇప్పటికే మంత్రుల కమిటీ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందన్నారు. వీలైనంత త్వరలో పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే విశాఖ ప్రజలు ఎంతో మంచివారని, ప్రజలతో పాటు మీడియా కూడా అదే మంచితనంతో పనిచేస్తున్నారన్నారు.

## పార్కు స్థలాన్ని ఖాళీ చేయాలి

### అన్యాక్రాంతమైన పార్కు స్థలాన్ని పరిశీలించిన జేసీ బి.నవ్య



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు అర్బన్ 19వ వార్డు నల్లవ తరగతి ఉద్యోగుల కాలనీ యల్.పి. నెంబర్ 116/89 లో అన్యాక్రాంతమైన పార్కు స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు, ఆర్డీవో సందీప్‌లు శనివారం పరిశీలించారు. పార్కు స్థలంలో నివాసముంటున్న వారితో మాట్లాడి, వారి సమస్యలు విన్నారు. పార్కు స్థలంలో నివాసాలు ఏర్పాటు చేయడం కోర్టు ఆదేశాలకు విరుద్ధమని, ఖాళీ చేయాలని వివరించారు. అక్కడ ఉన్న ప్రజల అభ్యర్థన మేరకు గృహాల కోసం దరఖాస్తు చేసుకుంటే అర్హతలు బట్టి మంజూరు చేస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అన్యాక్రాంతమైన పార్కు స్థలాలయందు ప్రస్తుతం ఉన్న స్థితి గతులను క్షేత్రస్థాయిలో సర్వే చేసి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, వి.ఆర్.ఓలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్య యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం





**మహానంది, పల్లె వెలుగు** నిత్యం యోగా సాధనతో సంపూర? ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరూ యోగా దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ మురలీకృష?, ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఎంఈఓ రామసుబ్బయ్య పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్రా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థుల చేత యోగాసనాలు చేయించారు. అదేవిధంగా గాజులపల్లి గ్రామంలోని క్రీస్తు జ్యోతి, శివరామక ృష?,సాయి గీతాంజలి పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, కరస్పాండెంట్లు సిధిన్ సామియెల్, మల్లెల శ్రీను ల ఆధ్వర్యంలో పాఠశాలల్లోని విద్యార్థుల చేత యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత జీవనశైలిలో యోగా అనేది చాలా ముఖ్యం అని, ఆరోగ్యవంతమైన జీవితానికి ఒత్తిడి లోను కాకుండా చదువుకోవడానికి యోగా ఎంతో దోహదపడుతుందని, యోగాతో క్రమశిక్షణ మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. జీవనశైలిలో వచ్చిన మార్పుల వలన ప్రజలు అనేక రకాలైన రోగాల బారిన పడుతుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరు ఆచరించడం ద్వారా, శరీరాన్ని, మనస్సును శుద్ధిచేసి సంపూర? ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు యోగ దోహదపడుతుందన్నారు. ప్రాణాయామం, ద్యానం, పంచాక్షరి, మంత్రపఠనం యోగాలో ఒక భాగమే అని, యోగాతో చక్కటి శరీర సోష్ఠాన్ని కూడా సొంతం చేసుకునే అవకాశం ఉందన్నారు.నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## "కె.యం.సి లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం"



**పల్లె వెలుగు కర్నూలు జిల్లా బ్యూరో** అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 ని శనివారం కర్నూల్ మెడికల్ కాలేజీ యందు ఘనంగా నిర్వహించడం జరిగింది. కాలేజీ లోని ఎగ్జామినేషన్ హాల్ యందు కాలేజీ ఆధ్యాపకులు సిబ్బంది విద్యార్థులచే యోగా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మరియు కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని విద్యార్థులు సిబ్బంది అధ్యాపకులు యోగ ను నిత్యజీవితంలో భాగంగా మార్చుకోవాలని ఆమె కోరారు. ఈ యోగా సెషన్ పతంజలి యోగ సమితి( యోగా గురువు యస్.వి. శివ రాజు) %ఝ% భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ యొక్క యోగా గురువు ఉపేంద్ర మరియు వారి శిష్యులు యోగాచారి శ్రీ రంగా, శ్రీ శ్రీనివాసులు ఆద్వర్యం లో ఈ యోగా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. సాయి సుధీర్, ప్రొఫెసర్ %ఝ% హెచ్.ఓ.డి డాక్టర్ మంజుల బాయి, డా . శోభారాణి, డిప్యూటీ సూపరిడెంట్ డాక్టర్ శ్రీరాములు, అసోసియేట్ ప్రొఫెసర్ డా. సోమశేఖర్, యస్. యస్. యస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా . అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. విజయ్ బాబు డా. మంజుష ,డా. విజయలక్ష్మి, రీజనల్ ఐ హాస్పిటల్ రిటైర్డ్ సూపరిడెంట్ డాక్టర్ గిడ్డయ్య కాలేజీ సిబ్బంది వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో స్వరా?ంధ్ర - స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఆసుపత్రి ఆవరణ దగ్గర లో వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేసిన అనంతరం స్వఛ్ఛ ఆస్పత్రి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్క వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు.ఆసుపత్రి ఆవరణలో ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేయాలని వారికి సూచించినట్లు తెలిపారు. ఆసుపత్రి ఆవరణలోని సదరం క్యాంప్ దగ్గర మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగాంజన్, డా కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా యోగా దినోత్సవం





హొళగుంద. పల్లె వెలుగు జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం గజ్జహల్లి గ్రామంలో శ్రీ పోతలింగేశ్వర దేవాలయ ఆవరణంలో యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామ సర్పంచ్ ఆరుభట్ల నాగమ్మ, గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు పాల్గొని యోగ దినోత్సవం విజయవంతం చేశారు. జూన్ 21 వేసవి కాలం ఉత్తర అర్ధగోళంలో సంవత్సరంలో అతి పొడవైన రోజు సమతుల్యత మరియు పునరుద్ధరణకు ప్రతీకగా ఉంటుందని, ఇది యోగా యొక్క ప్రధాన సూత్రాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఇది ఈ ప్రపంచ వేడుకకు సరైన రోజుగా మారిందని, యోగా మానసిక బలం ను మరియు శరీరక బలాన్ని పెంచుతుందని తెలిపారు. ఇది మనషి ఏకాగ్రత మరియు స్వీయ నియంత్రణను మెరుగుపరుస్తుంది. ప్రతి రోజు యోగా చేయటం వలన రోగనిరోధక శక్తి మరియు శక్తిని పెంచి, శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గిస్తాయి మరియు మనస్సుకు విశ్రాంతినిస్తాయని నాగమ్మ అన్నారు. యోగ కార్యక్రమానికి ముఖ్య శిక్షగా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ రామలింగ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు ఆర్యభట్ట, మహేష్, నాగేంద్ర, రూప, స్వాతి, గ్రామ పెద్దలు ఆరుభట్ల గిరిమల్ల, పూజారి రామలింగ,

పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శేషప్ప, పంచాయతీ కార్యదర్శి రంగస్వామి, దాసరి రామ, ముల్లా నేబిరసుల్, రాయప్ప, అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో విద్యుత్ శాఖ యంత్రాంగం



ధర్మ పోరు న్యూస్ ఆదోని టౌన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వఛ్ఛభారత్ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పురుషోత్తం ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో శనివారం విద్యుత్ ఉద్యోగులంతా కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఈలు చెన్నయ్య, లోకేష్, జే ఏ ఓ రాజు, ఏటీఎం జీవో రుద్రప్ప, సుబ్రహ్మణ్యం, ఏ ఏవో బాలచోదయ్యా, సల్మా, సిబ్బంది పాల్గొన్నారు

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం: సరిపోని కొన్ని డీఎన్ఏ నమూనాలు.. కుటుంబాల్లో ఆందోళన

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన వారిని గుర్తించే ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఈ దురెటనలో మ ృతుల గుర్తింపు కోసం నిర్వహిస్తున్న డీఎన్ఏ పరీక్షల్లో కొన్ని నమూనాలు సరిపోలకపోవడంతో అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటి వరకు 231 మ ృతదేహాలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, కొందరి డీఎన్ఏ నమూనాలు సరిపోలకపోవడంతో, సంబంధిత కుటుంబ సభ్యుల నుంచి మరోసారి నమూనాలు సేకరించాల్సి వస్తోందని తెలిపారు. విమాన ప్రమాదం జరిగి పది రోజులు గడుస్తున్నా, ఇంకా కొందరి ఆప్తుల మ ృతదేహాలు వారికి అందకపోవడంతో పలు కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నాయి. డీఎన్ఏ సరిపోలిన తర్వాతే మ ృతదేహాలను అప్పగిస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో, ఎనిమిది కుటుంబాల నుంచి సేకరించిన డీఎన్ఏ నమూనాలు సరిపోలలేదని, దీంతో ఆ కుటుంబాలలోని ఇతర రక్త సంబంధీకుల నుంచి నమూనాలు ఇవ్వాలని సూచించినట్లు అధికారులు పేర్కొన్నారు. అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఈ విషయంపై మాట్లాడుతూ, "సాధారణంగా తండ్రి లేదా కుమారుడు/కుమార్తె నుంచి నమూనాలు తీసుకుంటాం. అవి సరిపోలని పక్షంలో, ఇతర దగ్గరి బంధువులు లేదా రక్త సంబంధీకుల నుంచి నమూనాలు కోరతాం. గతంలో ఒక తోబుట్టువు నమూనా ఇచ్చి ఉంటే, ఇప్పుడు మరొకరి డీఎన్ఏ నమూనా ఇవ్వాలని బాధిత కుటుంబాలను అడుగుతున్నాం.

## నంద్యాల జిల్లాలో విద్యాను మాఫీయా చేస్తున్న ప్రైవేట్,కార్పోరేట్ స్కూళ్ల అవినీతి దందా పై రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం.






పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని స్థానిక రాజ్ థియేటర్ ఎదురుగా వున్న అల్ మదద్ కంప్యూటర్ సెంటర్ కానారేన్స్ హాల్ నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.

డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్.రియాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బందేల ఓబులేసు రాష్ట్ర కార్యదర్శి పూల వెంకట్మాట్లాడుతూ

నంద్యాల జిల్లాలో ప్రైవేట్ , కార్పొరేట్ స్కూళ్లో విచ్చలవిడిగా ఫీజుల దోపిడి జరుగుతున్నప్పటికీ నియంత్రించడంలో డీఈవో జిల్లా అధికారులు పూర్తిగా విఫలం చెందారనీ,నంద్యాల జిల్లాలో ప్రవైట్,కార్పోరేట్ విద్య సంస్థలు విచ్చల విడిగా విద్యార్థుల తల్లింద్రులు దగ్గర ఫీజుల రూపంలో తల్లి తండ్రుల రక్తం తాగుతున్నారని,ప్రవైట్ స్కూల్ అసోసియేషన్ పేరులతో కొంత మంది ప్రవైట్ స్కూల్ యాజమాన్యం దందా చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలు-ఫీజుల వివరాలు ఉత్తర్వులు.%+.ా.వీం.చీశీ.1 ణ%:1-1-1994 ప్రకారం పాఠశాలలు ఐదు శాతానిక తగ్గకుండా లాభాలను మాత్రమే ఆశించాలనీ వున్న కూడా ఆ జివో నీ ఉల్లగించారని, వసూలు చేసిన ఫిజుల్లోంచి 50% మొత్తాన్ని ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లి%శీ%చాలనీ, ప్రతి ఏడాది వార్షిక నివేదికలు,ఆడిట్ రిపోర్ట్లు ప్రభుత్వానికి సమర్పించాలనీ :30-7-2010 ప్రకారం ఫీజులను పెంచాలంటే డిస్ట్రిక్ట్ ఫీ రేగ్యులేషన్ కమిట అనుమతి తీసుకోవాలనీ,.246 ప్రకారం పాఠశాలల నిర్వాహణలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలనీ అన్నారు. సీబియస్ఈ చట్ట ప్రకారం ప్రతి పాఠశాలలో 'పేరెంట్ టీచర్ అసోసియేషన్' ఏర్పాటుఈ చేసుకోవాలి తెలిపారు. ఈ అసోసియేషన్లో ఇద్దరు తల్లిదండ్రులకు భాగస్వామ్యం కల్పించాలనీ, వీరిని సంప్రదించిన తరువాతనే ఫిజులను పెంచాలనీ ,%+.ా.వీం.చీశీ.91 ణ%:6-8-2009 ప్రకారం వన్ టైం ఫిజుగా అప్లికేషన్ ఫీజు రూ100, రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.500,రిఫన్డబుల్ కాషన్ డిపాజిట్ రూ.5000లకు మించకుండా తీసుకోవాలనీ.జీవోలోని సెక్షన్ 1(%ఢ%) ప్రకారం పాఠ్యపుస్తకాలు,స్టేషనరీ, యూనిఫాంలను స్కూల్ యాజమాన్యం సూచించే చోటే కోనాలన్న కచితమైన నిబంధనలేమి పెట్టరాదనీ, వీటి అమ్మకాలకు పాఠశాలల్లో కౌంటర్లు ఏర్పాటు చేయరాదనీ, విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చిన షాపులో కొనుగోలు చేయవచ్చు అన్నారు. %జడణూజు ాతీశీఢ =ఢ.చీశీ.780 ణ:16-5-2013 %సెక్షన్ 8(1) ప్రకారం పాఠశాలల బోర్డులపై ఇంటర్నేషనల్,ఐఐటి ,ఒలంపియాడ్,కాన్సెప్ట్,ఈటెక్నో, ఈ శాస్త్ర అన్న తోకలేవి తగిలించి రాదు .కేవలం పాఠశాల అని మాత్రమే పేర్కోనాలనీజి జర్నలిస్ట్ పిల్లలకు రాయితీలు ఇవ్వాలి కనీసం 50% తగ్గకుండా చూడాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్న ఆర్వీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్ర, పీడీఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంబాబు,%ాఖీ×% నంద్యాల టౌన్ సెక్రెటరీ సందీప్,%ూ×ూా% జిల్లా కార్యదర్శి నాగార్జున,సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పెరుగు శివ క ృష? యాదవ్,జీవీఎస్ రాయలసీమ జిల్లాల ఇన్చార్జి ముడవత్ రవీంద్ర నాయక్, వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్,బీవీఎస్ అధ్యక్షుడు పాలుట్ల రమణ,ఏవీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు,ఎస్సి విద్యార్థి సంఘం నాయకులు దిలీప్ రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను పారిశ్రామికవేత్తలు తీర్చిదిద్దాలి

ఏలూరుచీఫ్ బ్యూరో, జూన్, 21 పల్లె వెలుగు : రాష్ట్రంలో లక్షమంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మెప్మా అధికారులను ఆదేశించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అమలు చేస్తున్న కార్యక్రమాలపై మెప్మా అధికారులతో శనివారం సాయంత్రం కలెక్టరేట్ నుండి వీడియో కానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో నివసించే నిరుపేద మహిళల సామజిక, ఆర్థిక అభివ ృద్ధికి మెప్మా తోడ్పాటు అందించాల్సి ఉందన్నారు. పట్టణ ప్రాంతాలలోని డ్వాకా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం ద్వారా మహిళల సాధికారత సాధ్యమవుతుందని, మెప్మా అధికారులు ఈ దిశగా క ృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా సంఘాలకు స్వయం ఉపాధి రుణాలు అందించి, ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటుచేయాలని, వాటికి ఆన్లైన్ మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడేలా మెప్మా సిబ్బంది క ృషిచేయాలన్నారు. మహిళలను పారిశ్రామివేత్తలుగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి వారికి మెప్మా లోని టెక్నికల్ ఎక్స్పర్ట్స్, పరిశ్రమల శాఖ ద్వారా అవసరమైన సాంకేతిక సహకారాలను అందించాలన్నారు.



ఏలూరు జిల్లాలో మెప్మా సిబ్బంది తమ పనితీరుని మెరుగుపరుచుకుని లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. గత త్రైమాసికంలో లక్ష్యసాధన లోటును రెండవ త్రైమాసికంలో లక్ష్యాలతో కలిపి పూర్తిచేయాలని కలెక్టర్ మెప్మా అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వీడియో కానారేన్స్ లో మెప్మా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగా చేయడం వల్ల దీరౌయుష్ఘ పొందవచ్చు



దొర్నిపాడు జూన్ 21 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు ప్రభుత్వ కార్యాలయాలనందు ఆయా శాఖల అధికారులు మండల ప్రత్యేక అధికారి గోవింద నాయక్ఆధ్వర్యంలో శనివారం 11 వ ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు ఈ సందరరేగా మండల ప్రత్యేక అధికారిమాట్లాడుతూ శారీరక, మానసిక, ప్రశాంతతకు యోగ ఉపకరిస్తుందని అనునిత్యం యోగ సాధన చేయడం ద్వారా పలు రుగ్మతలను అదుపులో ఉంచుకోవచ్చు అన్నారు. దైనందిని జీవితంలో ఎంతో ఉపయోగకరమైన యోగాను భావితరాలకు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిత్యం యోగ సాధన చేయడం ద్వారా పని ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. ప్రస్తుత బిజీ ప్రపంచంలో యోగాను భాగంగా చేసుకోవటం అత్యవసరం అని పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో సావిత్రి మాట్లాడుతూ ఉదయాన్నే చేసిన యోగ, దేవుడికి చేసిన పూజ, పేదలకు చేసిన సేవ ఇతరులకు చేసిన సహాయం ఎప్పటికీ వ ృధా పోదు అన్నారు యోగా చేయడం వలన దీరౌయుష్య పొందవచ్చని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి చిన్నబాబు తాసిల్దార్ సుభద్ర మండల స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు,

## ఎల్లార్తి స్కీమ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్వహణ కొరకు భూమిపూజ



హొళగుంద. పల్లె వెలుగు జూన్ 21 ప్రజల దాహార్తి తీర్చేటి నీటి నిల్వ కేంద్రం ఎల్లార్తి వాటర్ స్కీమ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్వహణ కొరకు టెండర్ దక్కించుకున్న తెలుగుదేశం పార్టీ యువనాయకులు చిన్నహ్యాట అశోక్, తెలుగుయువత మాజీ రాష్ట్ర నాయకులు చిన్నహ్యాట శేషగిరి , టిడిపి జిల్లా అధికార ప్రతినిధి విష?వర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, మాజీ కన్వీనర్ దుర్గయ్య, టిడిపి సీనియర్ నాయకులు దాసరి సీతయ్య, గాదిలింగ గౌడ్,తిక్కప్ప, మాజీ ఎంపీటీసీ ఎర్రిస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ వీరేంద్ర,ఖాదర్ బాష, హెబ్బటం ఉపసర్పంచ్ సవారప్ప, కురువ గోపాల్,నాగయ్య,బోయ కాళప్ప మల్లికార్జున,బుడుగజంగాల లక్ష్మన్న, కురువమల్లి,గిరి, చిదానంద,టి.యన్. యస్.యఫ్ మల్లి,ఐ.టిడిపి నాగేంద్ర,భాస్కర్, గోవిందు, గంగయ్య, మల్లయ్య మరియు కొగిలతోట, మార్లమాడికి, సమ్మతగేరి, పెద్దహ్యాట,ఎల్లార్తి, హొళగుంద తదితర గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజల సమక్షంలో శనివారం టెండరు దారులు ఘనంగా భూమిపూజ నిర్వహించి నిర్వహణ పనులను ప్రారంభించారు.

## సచివాలయ,ఆరోగ్య,అంగన్వాడి సిబ్బంది ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం.



పల్లె వెలుగు దినపత్రిక గడివేముల మండలం పరిధిలోగల పెసరవాయి గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సచివాల సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ మేరకు ఉపాధి కూలీలు ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిడిపి నాయకురాలు లక్ష్మీదేవి తో పాటు సచివాలయ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రతినిత్యం యోగా చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను గురించి యోగ శిక్షణ కారుడు ఆలీ భాష ప్రజలకు వివరించారు.

ఈ సందరరేగా పలు ఆసనాలను వేశారు. ప్రతిరోజు యోగాను చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, మనసు ఎంతో చైతన్యవంతంగా ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి యోగ వల్ల ఒత్తిడి దూరమవుతుందని ప్రజలు ఈ విషయాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది వెలారే అసిస్టెంట్ శ్రావణి, డిజిటల్ అసిస్టెంట్ మద్దిలేటి, ఇంజనీర్ అసిస్టెంట్ సువర?, పంచాయతి సెక్రటరీ, సర్వేయర్ విలియం,అంగన్వాడి టీచర్లు, రాజేశ్వరమ్మ,పద్మావతి,విజయలక్ష్మి,పుల్లమ్మ,ఆయాలు, ఆశ వర్కర్లు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## నేషనల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవము



పల్లె వెలుగు ఆదోని జూన్ 21 ఆదోని పట్టణంలోని స్థానిక నేషనల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జూన్ 21 వ తేదిన శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవంను ఘనముగా జరుపుకోవడము జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన అదుతేలలో యోగ ఒకటి మనీషి శారీరిక, మానసిక ప్రశాంతతకు మరియు ఆరోగ్యానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అందుకే ప్రపంచంలోని అనేక దేశాలు యోగ దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.యోగ అనే పదం సంస్క ృత పదమైన ఎజా అనే పదం నుండి పుట్టిందని,ఎజా అనగా దేనినైనా ఏకము చేయగలగడము అని అర్థం అన్నారు.ఆసనం అనగా సంస్కృతంలో భంగిమ అని అర్థం అని,ఈ రెండిటిని కలిపి యోగాసనం మనసును,శరీరాన్ని ఏకం చేసి, అధ్యత్మకంగా ప్రశాంతతను కలిగించేదే యోగ అన్నారు. 2025 సంవత్సరంలో అంతర్జాతీయ 11వ యోగ విశేషం ఏమనగా ఒక భూమికి యోగ ఒక ఆరోగ్యం అనగా మనిషి ఆరోగ్యానికి మరియు భూమికి మధ్య గల సంబంధాన్ని జాగ్రత్తగా చూసుకోవడము అని అర్థము అని తెలియజేశారు.



## 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ యోగ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.





పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల ఆయుష్ యోగ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం 11 వ ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై అక్కడ నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి యోగ డే శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ప్రజలు, యువకులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ శారీరక, మానసిక, ప్రశాంతతకు యోగ ఉపకరిస్తుందని అనునిత్యం యోగ సాధన చేయడం ద్వారా పలు రుగ్మతలను అదుపులో ఉంచుకోవచ్చు అన్నారు. దైనందిని జీవితంలో ఎంతో ఉపయోగకరమైన యోగాను భావితరాలకు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిత్యం యోగ సాధన చేయడం ద్వారా పని ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. ప్రస్తుత బిజీ ప్రపంచంలో యోగాను భాగంగా చేసుకోవటం అత్యవసరం అని పేర్కొన్నారు. అలాగే స్థానిక టేక్ మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన ప్రభుత్వ యోగ డే ప్రోగ్రాం నందు కూడా పాల్గొనడం జరిగిందని తెలిపారు . అలాగే 3 లక్షలకు పైగా అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖపట్నంలో చంద్రబాబు గారి నాయకత్వంలో నిర్వహించడం ద్వారా ప్రపంచ రికార్డు స ృష్టించామని, ఇవి తెలుగు వారందరూ గర్వపడేక్షణాలుగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కావడం సంతోషకరమన్నారు. మన దేశ వారసత్వ సంపద అయిన యోగాను ప్రపంచానికి అందించి జూన్ 21 వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవం గా నిర్వహించేందుకు ప్రధాని మోడీ చేసిన క ృషి మరువలేనిదాన్నరు.

ఈ కార్యక్రమంలో ఆయుష్ యోగ సేవా సమితి వ్యవస్థాపకులు ఆనంద్ గురూజీ , కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , బింగు మల్లే శ్యాంసుందర్ గుప్తా , బుగ్గ రాముడు , గోవింద నాయుడు , కామిని మల్లికార్జున , అప్జల్ , బద్రి శెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనండి.





### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వరా?ంధ్ర స్వఛ ే ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మన ఇంటి తో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ యోగాంధ్ర అనంతరం స్వరా?ంధ్ర స్వఛ ేఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్కెట్ యార్డ్ లోని పిచ్చి మొక్కలు, చెత్త చదరాన్ని తొలగించి మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి విష? చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జనవరి మాసం నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆరోగ్యకరమైన, ఆనందకరమైన స్వరా?ంధ్రప్రదేశ్ ను సాధించాలన్న సదుద్దేశంతో ప్రతి నెల మూడవ శనివారం స్వరా?ంధ్ర స్వఛరేంద్ర కార్యక్రమంలో భాగంగా వివిధ థీమ్స్ తో స్వఛతా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగానే స్వరా?ంధ్ర స్వఛ ేఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మన ఇంటి తో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న తర్వాత "క్లీన్ మైండ్ క్లీన్ బాడీ" అనే థీమ్ తో పాటు రెగ్యులర్ థీమ్ అయిన నీరు-మీరు ద్వారా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 5 వేల ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందో ఆయా ప్రదేశాల్లో పారిశు ద్ధ్య చర్యలు చేపట్టేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు జరిగిన ప్రదేశాలలో ముమ్మర పారిశుద్ధ్య చర్యలు చేపట్టి పరిశుభ్రం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతో నంద్యాల జిల్లాను స్వఛమైన, ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి దోహద పడుతుందన్నారు. స్వరా?ంధ్ర స్వఛ ేఆంధ్ర కార్యక్రమంలో ప్రజల నుండి అధికారుల వరకు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కలెక్టర్ వెల్లడించారు.



అనంతరం మార్కెట్ యాడ్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ జెసిలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రత పట్టించుకోని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సీజ్ చేయాలి

### పిడిఎస్ యు రాష్ట ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న

కడప ఇన్చార్జి పల్లె వెలుగు జూన్ 21 బస్సులు ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థులు భద్రత విషయంలో పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న కండిషన్ లేని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను రవాణా శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సీజ్ చేయాలని కడప నగర శివార్లలోని జిల్లా ఉప రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఇంచార్జ్ నిరంజన్ రెడ్డికి శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో కడప నగరం, బద్వేల్, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందల, కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గం ప్రాంతాల్లోని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు డొనేషన్ల పేరుతో విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ,మరోవైపు బస్సుల ఫీజుల పేరుతో తక్కువ కిలోమీటర్ల గాను వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు కాలం చెల్లిన సామర్థ్యం లేని బస్సులు అనేకంగా ఉన్నాయని, ఫిట్నెస్ పరీక్షల్లో నిర్వహించకుండా బస్సులు తిరుగుతున్నాయని, పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అయితే తక్కువ జీతం ఇస్తూ డ్రైవర్లను నియమించుకొని లైసెన్సులు లేకుండా కొనసాగిస్తూ వారి శ్రమను వాడుకుంటున్నారని, బస్సులో సహాయకుడిగా విధిగా నియమించాల్సి ఉండగా నియమించలేదని,జిల్లాలో ప్రతి ఒక్క విద్యాసంస్థల బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్టును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రస్తుతం అవి కనబడలేదు అన్నారు. మోటార్ వాహనాల చట్టానికి విరుద్ధంగా వాహన పర్మిట్, ఫిట్నెస్,కాలుష్య నియంత్రణ, బీమా,డ్రైవర్ లైసెన్స్ పత్రాలు బస్సులో నిత్యం ఉండాలని అవి ఉండడం లేదని మండిపడ్డారు. కావున స్పందించి రవాణాశాఖ అధికారులు మోటార్ వాహనాలకు చట్టానికి విరుద్ధంగా తిరుగుతున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను సీజ్ చేయాలని విద్యార్థుల భద్రత కాపాడాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు మహేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగ దినోత్సవ..

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలంలో అంతర్జాతీయ యువ దినోత్సవం సందరరేగా ఎంపీడీవో వాసుదేవ గుప్తా, తాసిల్దార్ వెంకటరమణ, గడివేముల మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి,రమణారెడ్డి ఆధ్వర్యంలో గడివేముల జడ్పీహెచ్ఎస్ లో ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్నరు, యోగ వలన మానసిక శారీరక ద ృఢత్వం జీవనశైలి ఆరోగ్యపరమైన విషాయల గురించి ఈ కార్యక్రమంలో వివిధ ఆసనాలు చేయడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని ఈ సందరరేగా భారతదేశ వ్యాప్తంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోది మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులుఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ ఆంధ్ర దినోత్సవం ప్రవేశపెట్టిన సందరరేగా మండలంలోని గ్రామాలలోని అన్ని పరిధిలో ఉన్న ఆయా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు ఆధ్వర్యంలో మరియు అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కార్యకర్తలు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## ఘనంగా యోగా దినోత్సవం మరియు పాఠశాల సంసిద్ధత మేల



మైలవరం పల్లె వెలుగు జూన్ 21 వద్దిరాల ఆదర్శ ప్రాథమిక పాఠశాల స్కూలు యందు యోగా దినోత్సవం మరియు పాఠశాల సంసిద్ధత మేల నిర్వహించబడినది. ఒకటవ తరగతి పిల్లలు మరియు తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించి కొన్ని క ృత్యాలు చేయించడం ద్వారా మరికొంతమంది తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చేర్చే విధంగా ఉన్ముఖలను చేసేందుకు ఈ కార్యక్రమాన్ని వద్దిరాల గ్రామ సర్పంచ్ జయశ్రీ మాట్లాడుతూ బాల, బాలికలకు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యలో పోటీతత్వం పెరిగి విద్యార్థులలో ఒత్తిడి పెరుగుతుందన్నారు. యోగ సాధన వలన మానసిక ఒత్తిడి తగ్గడంతో పాటు జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యోగా సాధన వలన కండరాలు బలోపేతం అవడం, రక్తపోటు నియంత్రణ, గుండె ఆరోగ్యం మెరుగుపరచడం, నియంత్రిత శ్వాస వ్యాయామల ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుందన్నారు. జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ కోఆర్డినేటర్ కిరణ్ మాట్లాడుతూ మునులు, ఎళీలీషులు అందించిన యోగ పై ప్రతి ఒక్కరు ఆసక్తిని పెంచుకొని, యోగా సాధన చేయడం అలవర్చుకోవాలన్నారు. పాఠశాల కమిటీ చైర్మన్ గంగాధర్ మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వలన దేహం రబ్బరు మాదిరి వొంగే గుణం కలిగి ఉంటుందని తద్వారా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరు తాయన్నారు. ఇతర శారీరక వేమన చేసినప్పుడు కేవలం శరీరం మాత్రమే ప్రయోజనం పొందుతుందని, కానీ యోగా సాధన తో శరీరం మనసు రెండు ఏకమై బహుళ ప్రయోజనాలు పొందుతామన్నారు పాఠశాల హెచ్ఎం లీలావతి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని శారీరకంగా మానసికంగా అందరు ఆరోగ్యం బాగుండాలంటే రోజులో కనీసం 15 నిమిషాలు యోగ చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.మరియు ఉపాధ్యాయ సిబ్బంది సుధారాణి గీతాబాయి జయలక్ష్మి మేడం మరియు గ్రామంలోని ప్రముఖుల ఆధ్వర్యంలో ఒకటవ తరగతి పిల్లల తల్లిదండ్రులను ఈ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల సంసిద్ధత మేళాలో భాగంగా ఒకటవ తరగతి పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో క ృత్యాదార బోధన గురించి తల్లుల కమిటీ ఏర్పాటు గురించి సాయంత్రం వేళ తల్లుల భాగస్వామ్యంతో చదువును ఇంకా చక్కగా ఎలా బోధించవచ్చు మరియు బోధనోపకరణాలను ఉపయోగించి క ృత్యాధార బోధన చేసేది పిల్లలకు సెలోఫోన్లో దూరంగా ఉంచమని ఇలా అనేక విషయాల గురించి సమావేశంలో చర్చించడం జరిగినది.



## మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 21 ప్రొద్దుటూరు మండల పరిషత్ అభివ ృద్ధి కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి,ప్రజలకు అందించే సేవలను నంద్యాల వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యే తెలుసుకొని,ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ స్నేహభావంతో సేవలను అందించాలని అధికారులకు తెలియజేయడం జరిగింది.

## ఆటో బోల్తా పడి మహిళా మృతి



మహానంది, పల్లె వెలుగు ఆటో బోల్తా పడి మహిళా మ ృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన ఆవుల లక్ష్మీదేవి (60) ఆటోలో మద్దిలేటి స్వామి దర్శనార్థమై వెళ్లి తిరిగి వస్తుండగా, గోస్పాడు మండలం నాగులవరం గ్రామం వద్ద ప్రమాదవశాత్తు బోల్తా పడి మ ృతి చెందిందని తెలిపారు. ఈ ఘటనలో అదే గ్రామానికి చెందిన ఆవుల పెద్ద నరసమ్మ, ఆవుల లక్ష్మీపతి, ఆవుల చిన్న వెంకటేశ్వర్లు, ఆవుల సర్వయ్య, ఆవుల మౌనికలకు గాయాలయ్యాయని తెలిపారు. ఈ ఘటనపై గోస్పాడు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం





**మైదుకూరు పల్లె వెలుగు జూన్ 21** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని బోధన బోధనేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అంతర్జాతీయ యోగా ప్రోటోకాల్ ప్రకారము ఉదయం 6: 30 నిమిషాలకు ప్రారంభమైన సమావేశం లొ ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచంలోనే 191 దేశాలకు పైగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణానికి వచ్చి యోగ అభ్యాసం చేయటం తెలుగువారిగా మనందరికీ గర్వకారణమని, ప్రతి ఒక్కరి దినచర్యలో భాగంగా యోగ అభ్యసన చాలా ముఖ్యమని తద్వారా ఆరోగ్యం మెరుగవటం, యోగాంధ్ర ద్వారా ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులు వేయటం శుభపరిణామమని ఈ సందరరేగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని అభినందించారు. ముఖ్యంగా విద్యార్థులు, విద్యార్థి దశనుండే ప్రతిరోజు యోగ అభ్యాసం చేయడం ద్వారా చక్కటి శారీరక మానసిక ఆరోగ్యం పొందవచ్చని ఒత్తిడి లేని ఆనందకర జీవితాన్ని గడుపుటకు ప్రతి ఒక్కరికి యోగ ఉపయోగపడుతుంది కనుక ప్రతిరోజు తప్పనిసరిగా కనీసం 45 నిమిషాల పాటు యోగ అభ్యాసం చేయాలని విద్యార్థులకి అధ్యాపకులకు సూచించారు. కళాశాల ఆంగ్ల అధ్యాపకులు యోగ సుశిక్షితులు శ్రీ రాధారాం గారు తమ ప్రసంగంలో యోగ అభ్యసన చాలా సులభతరమైనదని ప్రతి ఒక్కరూ ఆనందంగా చేయదగ్గ అంశం కనుక ముఖ్యంగా శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు మైండ్ మేనేజ్మెంట్లో మైండ్ కంట్రోల్ లొ యోగా కీలక పాత్ర పోషిస్తుంది కనుక ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా యోగ అభ్యసన కచ్చితంగా ఉండాలని సూచించారు. ప్రాచీన భారత సంస్క ృతి లో భాగమైన యోగ అభ్యసనం గౌరవ ప్రధానమంత్రి వర్యులు శ్రీ నరేంద్ర మోడీ గారి చొరవతో గత పది సంవత్సరాలుగా అంతర్జాతీయ యోగా దినోత్సవం పరిచయం చేసి వారి దినచర్యలో భాగం చేయటం గొప్ప శుభ పరిణామం అని అది కేవలం నరేంద్ర మోడీ గారికే దక్కిన అంశమని తెలియజేశారు. పతంజలి మహర్షి పరిచయం చేసిన యోగ అభ్యసన ప్రపంచ మానవాళికి దిక్సూచి కావటం శుభపరిణామమని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పివి క ృషా?రెడ్డి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగా ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ యోగ అభ్యసనం చేసే విధంగా గత నెల కాలం పాటు యోగాంధ్ర మాసోస్తవాల పేరుతో యోగాను ప్రతి ఒక్కరికి పరిచయం చేయటం చాలా మంచి శుభపరిణామని ఈ సందరరేగా గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేరవను కొనియాడారు. తదనంతరం ఏడు గంటల నుండి ఏడు గంటల 45 నిమిషముల వరకు ప్రోటోకాల్ ప్రకారము ప్రార్ధన, సూక్ష్మ వ్యాయామాలు, సూర్య నమస్కారాలు, యోగాసన సాధన మరియు ప్రాణాయామ అభ్యసనా కార్యక్రమాలను శ్రీ రాధా రామ్, డాక్టర్ పి వి క ృషా?రెడ్డి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి గారు అధ్యాపకులకు విద్యార్థినీ విద్యార్థులచే యోగ అభ్యసన చేయించారు. తదనంతరం అల్పాహారం, మరియు స్వరా?ంధ్ర స్వఛరేద కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు స్వరా?ంధ్ర స్వఛ ఆంధ్ర ప్రతిజ్ఞ, తరగతి గదులను శుభ్రం చేయటం, బొటానికల్ గార్డెన్ నందు గల కలుపు మొక్కలను తొలగించి పాదులను చేసి నీటిని పట్టడం జరిగినది. ఈ సందరరేగా బొటానికల్ గార్డెన్ సుందరీకరణలో భాగంగా పాల్గొన్న ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి గారికి అధ్యాపకులకు విద్యార్థిని విద్యార్థులకు వ ృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పివి క ృషా?రెడ్డి మరియు వ ృక్షశాస్త్ర విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ పి నారాయణ రెడ్డి ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు

## ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగ అవసరం





**శిరివెళ్ల :** – పల్లె వెలుగు. శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో సుమారు నెలరోజుల పాటు వరుస యోగ కార్యక్రమాలతో అంత్రాజాతియ యోగా దినోత్సవాన్ని జరుపుకొన్నట్లు ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. ఈ సందరరేగా ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ ఒత్తిడి, ఉపశమనం మరియు ఆరోగ్యకరమైన జీవన శైలి కోసం యోగా అవసరమని తెలియజేసారు. ఆరోగ్యం పట్ల సమాజం యొక్క అంకితభావంతో సమగ్ర అభ్యాసంతో యోగా పాత్రను హైలెట్ చేశామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు యోగాను తమ దినచర్యలో భాగంగా అలవర్చుకోవాలని సూచించారు. శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో జరిగిన యోగ దినోత్సవ కార్యక్రమం ఆధునిక కాలంలో ప్రాచీన ఆచారం యొక్క శాశ్వత ప్రాముఖ్యతను గుర్తు చేసిందని ఈఓ హై అశ్వని కుమార్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప, మాజీ జెడ్పిటిసి యామా గుర్రప్ప, టిడిపి నేత ఉల్లి వెంకటసుబ్బయ్య,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిల్లింగేశ్వరరెడ్డి, శ్రీనివాసుల శర్మ ఉపాధి హామీ ఎపిఓ రామసుబ్బయ్య, యోగా విద్యార్థిని సల్లేపల్లే లావణ్య రెడ్డి మరియు పలు శాఖల ఉద్యోగులు గ్రామపంచాయతీ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు గ్రామ ప్రజలు ప్రముఖులు పాల్గొన్నారు.

## రుద్రవరం మండలంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**రుద్రవరం.పల్లె వెలుగు :** రుద్రవరం మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రుద్రవరం మండల పరిషత్ ఆవరణంలో మరియు అన్ని గ్రామ సచివాలయాల్లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రుద్రవరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాలస్వామి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, తహసీల్దార్ మల్లికార్జున రావు, మండల పరిషత్ సిబ్బంది ఆయా శాఖల అధికారులు మరియు మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. యోగా ట్రైనర్ నీరజ యోగాసనాలను ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. అందరూ ఆమె సూచనల మేరకు యోగాసనాలు వేశారు. అదేవిధంగా, మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో కూడా యోగా దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా పట్ల తమ ఆసక్తిని చాటుకున్నారు. టీడీపీ నాయకుడు లింగం రంగనాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల టిడిపి కన్వీనర్.



**శిరివెళ్ళ :-** ( పల్లె తెలుగు.)మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామంలో బుంగ ఎలిజబెత్ రాణి బుంగ రవికుమార్ దంపతుల ఏకైక పుత్రుడు చరణ్ మరియు కుమారిల వివాహం బంధుమిత్రులు శ్రేయోభిలాషుల మధ్య వైభవంగా జరిగింది.ఈ వివాహానికి శిరివెళ్ల మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి ,16వ లాక్ నీటి సంఘం వైస్ చైర్మన్ లక్క ఆనంద్ రావు,మాజీ ఉపసర్పంచ్ బ్రదర్ లక్క అనిల్ కుమార్, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పలువురు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఆప్తులు హాజరు కావడంతో వివాహ మండపం కిరిసిపోయింది. కలకాలం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో దినదినాభివ ృద్ధి చెందుతూ ఆదర్శ దంపతులుగా మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు. బుంగ రవికుమార్ కుటుంబ సభ్యులు మరియు బ్రదర్ లక్క అనిల్ కుమార్ లక్క ఆనందరావు ఇతర పెళ్లి పెద్దలు బంధుమిత్రులకు వెజ్ మరియు నాన్ వెజ్ వంటకాలతో ఆతిథ్యం కల్పించి అభిమానాన్ని చాటుకున్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం మండల తాసిల్దార్




**శిరివెళ్ళ :-**మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శనివారం నాడు సిరివెళ్ల మండల తాసిల్దార్ విజయ శ్రీ ఆధ్వర్యంలో యోగ దే నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ యోగాతోనే సంపూర? ఆరోగ్యం తో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని సంపూర? ఆరోగ్యం కోసం యోగా ఆసనాలు వేయాలని అన్నారు. ప్రస్తుత జీవన శైలిలో వచ్చిన మార్పుల వలన ప్రజలు అనేక రకాలైన రోగాల బారిన పడుతున్నందున ఈ తరుణంలో యోగాను ప్రతి ఒక్కరు ఆచరించుటకుగాను మానవాళికి యోగా విశిష్టత ను, ప్రాముఖ్యతను తెలియజేసి శరీరాన్ని, మనసును శుద్ధి చేసి సంపూర? ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దెందుకు యోగ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు అంగన్వాడి, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అలా నాటితే.. ఇలా మాయం.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని మోడల్ స్కూల్లో శనివారం ఉదయం స్వఛ ఆంధ్ర- స్వరా?ంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు యొక్కలు నాటారు. అయితే సాయంత్రానికే ఆ మొక్కలు కనిపించకుండా పోయాయి. వీటిని పశు వులు పీకేశాయా? ఆకతాయులు చేసిన పనులా? అని ఉపాధ్యాయులు ఆవేదనగా చర్చించుకుంటున్నారు. ఈ పాఠశాలకు గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రూ.35 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ప్రహరీని పిల్లర్ల వరకు నిర్మాణం చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వం రావడంతో ఆ పనులు ఆగిపోయాయి. ఇప్పటికీ అసంపూర్తిగానే పనులు మిగిలిపోవడంతో, ఎన్ని సార్లు మొక్కలు నాటినా ప్రయోజనం లేకుండా పోతోందని ఉపాద్యాయలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ద ృష్టి సారించి అసంపూర్తిగా మిగిలిపోయిన ప్రహరీ గోడలను పూర్తిస్థాయిలో నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి జిల్లా కోర్టు ఆవరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని న్యాయమూర్తులు, కోర్టు సిబ్బందిలతో నిర్వహించారు. అనునిత్యం ఎదురయ్యే ఆటుపోట్లను అధికమించడానికి నిజజీవితంలో యోగా అవసరమని, యోగా వల్ల ప్రశాంతతోపాటు ఆరోగ్యానికి మంచిదని, యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి అవగాహన కల్పిస్తూ యోగా సాధన ద్వారా ప్రతి వ్యక్తి యొక్క సంపూర? ఆరోగ్యాన్ని ఎలా పొందవచ్చు అనేది యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయంగా యోగా దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని తెలియజేసారు. న్యాయ శాఖ ఉద్యోగి యోగా మాస్టర్ ముంతాజ్ ద్వారా అనునిత్యం చేసుకొనే కొన్ని యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, బార్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి, న్యాయ వాదులు, న్యాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం ఆదర్శ పాఠశాల లో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు.



**రుద్రవరం.పల్లె వెలుగు:** రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో పిడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ,ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు అధ్యక్షతన యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. స్కూల్ చైర్మన్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ చదువు లో , ఇంటిలో ప్రశాంతతను పెంపొందించడానికి యోగా ఉపయోగపడుతుంది అని అన్నారు. యోగాను జీవితంలో ఒక భాగం చేసుకుందామని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచంలో కోట్లాది మంది ప్రజలు యోగా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు అని అన్నారు.

**ప్రిన్సిపాల్ మాట్లాడుతూ :**

యోగా దినోత్సవం సందరరేగా యోగా మన శరీరం, ఆత్మ రెండింటిపై పని చేస్తుందని తెలిపారు. అలాంటి యోగాను మన జీవితంలో ఒక భాగంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతిరోజు కాసేపు యోగా చేద్దామని సూచించారు.పీ. డీ శ్రీనివాసులు ప్రతీ రోజూ అన్ని రకాల యాక్టివిటీస్ చేయంచి మంచి తరీదు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం నందు వెలేరే ఆఫీసర్,ఉపాధ్యాయ బ ృందం, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేని తెలుగుదేశం ప్రభుత్వం

## రెండ్ బుక్ అమలు చేసిన తెలుగుదేశ ప్రభుత్వం కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** వైఎస్ఆర్ పార్టీ కర్నూలు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన మాట్లాడుతూలి కూటమి ప్రభుత్వం పథకాలను అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని భూస్తా పీతం చేస్తాం' అని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఏడు సార్లు తెలుగుదేశం ఎమ్మెల్యేగా గెలిచిన బుచ్చయ్య చౌదరి 'జగనన్న తల నరుకుతామంటూ' మాట్లాడారు. వైఎస్ జగన్ పల్నాడు పర్యటనలో ఓ కార్యకర్త సినిమాలోని డైలాగుతో పోస్టర్ ను ప్రదర్శించాడని, అదే అంశాన్ని జగనన్న మీడియా సమావేశంలో చెప్పాడన్నారు. దీన్ని వక్రీకరించి ఒక పథకం ప్రకారం ఆయనపై కుట్ర చేసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీకి చెందిన కార్యకర్త తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. రెడ్ల తలనరుకుతామని బహిరంగంగా చెబుతుంటే డిప్యూటీ సీఎం హోదాలో ఖండించాల్సింది పోయి నవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. తెలుగుదేశం, జన సేన నాయకులు సంస్కారహీనంగా మాట్లాడుతుంటే వాటిని ఖండించాల్సిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు నవ్వుకుంటున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇది బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ పేరిట టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సంతకంతో ఆ పార్టీ జారీ చేసిన ష్యూరిటీ బాండ్. ఇందులో పథకాలను 2024 జూన్ నుంచే అమలు చేస్తామని కూడా ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ బాండ్ పేపర్లతో ఇంటింటికీ వెళ్లిన టీడీపీ క్యాడర్... ఆ ఇంటిలో మొత్తం ఎందరు ఉన్నారు...? మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు ఎంతమంది ఉన్నారు? అనే వివరాలు, వారి పేర్లు తీసుకుని... వీరికి ఏ పథకం కింద ఎంతెంత వస్తుంది..? అని లెక్కలేసి మరీ చెప్పారు. బాండ్ పేపర్లను మొబైల్ ఫోన్లకూ పంపారు. వీటిని నమ్మి ప్రజలు ఓట్లేయడంతో టీడీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైంది. కానీ, సూపర్ సిక్స్ సహా వారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏవీ అమలు కాలేదు. దీంతో ప్రతి ఇంట ఆగ్రహం వ్యక్తమవుతోంది. టీడీపీ కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులను ఎక్కడికక్కడ నిలదీసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమం లో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నకల్ సురేందర్ రెడ్డి వైస్సార్సీపీ పార్టీ అనుబంధ జిల్లా మరియు నగర అధ్యక్షులు వైస్సార్సీపీ కార్యకర్తలు మరియు ఎస్వి యూత్ పాల్గొన్నారు




# మహానంది క్షేత్ర పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలి.

## ధరల వివరాల పట్టిక ఏర్పాటు చేసుకోవాలి. ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రం పరిసరాల్లోని దుకాణాలు నిర్వహించుకునే నిర్వాహకులు పరిశుభ్రతను పాటించాలని, ధరల వివరాల పట్టిక తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, లేకపోతే లైసెన్సులు రద్దు చేస్తామని ఈవో నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. శనివారం మహానంది దేవస్థానం కార్యాలయంలో దుకాణాలు, తోపుడుబండ్ల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. షాపులు నిర్వహించుకునే వారు ప్రతిరోజు చెత్తను, దేవస్థానం వారు కేటాయించిన వాహనంలోనే వేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ధరల వివరాల పట్టిక మూడు రోజుల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. షాపుల నిర్వాహకులు ప్లాస్టిక్ , ఫైబర్ కప్పులను వాడకూడదని, గాజు గ్లాసులు మాత్రమే వాడాలన్నారు. ప్రతి నెల కార్యాలయం వచ్చి బాడుగలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, సూపరిండెంట్ నీలకంఠం రాజు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి





## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు.

మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఘనంగా యోగా దినోత్సవం



**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల.** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గడివేముల మండల పరిధిలోని కే బొల్లవరం గ్రామంలో యోగ దినోత్సవం ఘనంగా సోషల్ మీడియా ప్రతినిధి బత్తుల సుభద్ర రెడ్డి ఆధ్వర్యంలో యోగ వేడుకలను నిర్వహించారు. ఇది మనషి ఏకాగ్రత మరియు స్వీయ నియంత్రణను మెరుగుపరుస్తుంది. ప్రతి రోజు యోగా చేయటం వలన రోగనిరోధక శక్తి మరియు శక్తిని పెంచి, శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గిస్తాయి మరియు మనస్సుకు విశ్రాంతినిస్తాయని సుభద్ర రెడ్డిఅన్నారు. యోగ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది మరియు గ్రామంలో ఉన్న పొదుపు సంఘాల మహిళలు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ 75%పూర్తి :అదనపు కలెక్టర్



**భూపాలపల్లి జూన్ 21 పల్లె వెలుగు ప్రతినిధి :** సన్న బియ్యం పంపిణీ 75 శాతం పూర్తి అయినట్లు అదనపు కలెక్టర్ రెవిన్యూ అశోక్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు 3 నెలల రేషన్ ఒకే సారి పంపిణీ చేయాలన్న లక్ష్యం మేరకు జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేయు ప్రక్రియలో బాగంగా ఇప్పటి వరకు 75 శాతం మంది లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకున్నారని, మిగిలిన లబ్ధిదారులు ఈ నెలాఖరులోగా తీసుకోవాలని, చౌక దుకాణాల్లో స్టాకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ జూన్, జులై, ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ సన్న బియాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభించడం జరిగినదని తెలిపారు. జిల్లాలోని 277 రేషన్ షాపుల్లో ఇప్పటి వరకు 6746.616 మెట్రిక్ టన్నులు సన్న బియ్యంను చౌక ధరల దుకాణాల లో అందుబాటులో ఉంచడం ద్వారా మన జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉన్నట్లు తెలిపారు. రేషన్ కార్డు దారులకు ఎలాంటి ఇబ్బందుల కలుగకుండా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# అత్యవసర వైద్య సేవలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూన్ 21 పల్లె వెలుగు ప్రతినిధి:** అత్యవసర వైద్య సేవలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, డీఆర్డీఓ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, వ్యాధులు ప్రబలితే అత్యవసర వైద్య సేవలు అందించుట, డ్రై డే అమలు, డిప్యూటేషన్లు అనుమతి లేకుండా చేయొద్దని, వ్యక్తిగత పరిశుభ్రత, విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలకు అత్యవసర వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. గత 2 సంవత్సరాల డేటా ఆధారంగా వ్యాధులు ప్రబలిన హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో వైద్య క్యాంపులు నిర్వహించి వ్యాధులు నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ర్యాపిడ్ టెస్టు లు నిర్వహిస్తూ తక్షణ వైద్య అత్యవసర వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ నీటి నిల్వలలో దోమల వ్యాప్తిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రామ, వార్డులలో మురుగునీరు నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు.తన అనుమతి లేకుండా సిబ్బందికి డిప్యూటేషన్లు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. మహిళా సమాఖ్యల సమావేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. టిబి విముక్త్ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డా మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షణ డా నవీన్ కుమార్, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాల కృష?పాల్గొన్నారు.



# 'రప్పా రప్పా నరుకుతాం' ప్లకార్డును ప్రదర్శించిన వైసీపీ కార్యకర్తకు రిమాండ్

## జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా ఘటన నరుకుతామంటూ ప్లకార్డును ప్రదర్శించిన రవితేజ 14 రోజుల రిమాండ్ విధించిన సత్తెనపల్లి కోర్టు



వైసీపీ అధినేత జగన్ ఇటీవలి రెంటపాళ్ల (పల్నాడు జిల్లా) పర్యటన సందరరేగా చోటు చేసుకున్న ఘటనలు వివాదాస్పదంగా మారాయి. ముఖ్యంగా వైసీపీ కార్యకర్తలు ప్రదర్శించిన ప్లకార్డులు చర్చనీయాంశంగా మారాయి. '2029లో వైసీపీ వచ్చిన వెంటనే గంగమ్మతల్లి జాతరలో వేట తలలు నరికినట్టు రప్పా రప్పా నరుకుతాం ఒక్కొక్కడిని' అంటూ రాసున్న ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ క్రమంలో ప్లకార్డును ప్రదర్శించిన వైసీపీ కార్యకర్త రవితేజపై కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని సత్తెనపల్లి కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టు రవితేజకు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం నిందితుడిని పోలీసులు సత్తెనపల్లి సబ్ జైలుకు తరలించారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు టీడీపీ నేత పరామర్శ..



**మహానంది,పల్లె వెలుగు** రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన పెద్ద నరసమ్మ, లక్ష్మీపతి, చిన్న వెంకటేశ్వర్లు, సర్వయ్య, మౌనికలను శనివారం రాత్రి మసీదుపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పరామర్శించారు.ఆటోలో మద్దిలేటి స్వామి దర్శనార్థమై వెళ్లి తిరిగి వస్తుండగా, గోస్పాడు మండలం నాగులవరం గ్రామం వద్ద ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లక్ష్మీదేవి అనే మహిళ మృతి చెందింది. గాయాలై నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని టిడిపి నేత నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, పరామర్శించి, ఆర్థిక సహాయంగా రూ.10వేలు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. మృతి చెందిన లక్ష్మీదేవికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ భీమా ఉండడంతో, ప్రభుత్వం నుండి రూ.5 లక్షల భీమా నగదు వస్తుందని అధైర్య పడవద్దు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# వన మహోత్సవం ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి:జిల్లా కలెక్టర్





**భూపాలపల్లి జూన్ 21 పల్లె వెలుగు ప్రతినిధి:** వన మహోత్సవం 2025 కార్యక్రమానికి ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో వన మహోత్సవ ఏర్పాట్లుపై అటవీ, డిఆర్డీఓ, వ్యవసాయ, ఉద్యాన, మున్సిపల్, పోలీస్, కెటిపిపి, సింగరేణి తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వన మహోత్సవంలో 28.77 లక్షల మొక్కలు నాటేందుకు శాఖలకు, పరిశ్రమలకు లక్ష్యాన్ని కేటాయించామని లక్ష్య సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని,సూచించారు.మండలాల వారీగా నర్సరీలలో అందుబాటులో ఉన్న మొక్కలను అధికారులు పరిశీలన జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. మొక్కల కొరత లేకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు నర్సరీల స్థితిగతులను పరిశీలించి అవసరమైన మొక్కల సరఫరా కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో ఈ వన మహోత్సవాన్ని ఉత్సాహభరితంగా, పర్యావరణ పరిరక్షణ ద ృష్ట్యా విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఖాళీ స్థలాలు గుర్తించి మొక్కలు నాటాలని తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు

నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిలో మొక్కలు నాటేందుకు మొక్కలు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు.

మొక్కలు లెక్కలు పక్కాగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి నవీన్ రెడ్డి, డిఆర్డీఓ బాల క ృష?, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఉద్యాన వన శాకాధికారి సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించాలి అధికారులకు ఆదేశించిన :జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి జూన్ 21 పల్లె వెలుగు ప్రతినిధి:** సాగు పెట్టుబడికి ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు జమపై శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారి వీరు నాయక్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యాన, డిఆర్డీఓలతో పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, ఎరువులు, విత్తనాలు అందుబాటు, పామాయిల్ సాగు పెంపు, రైతుభరోసా నిధులు జమ వివరాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. సాగుకు నిధుల కొరత రాకుండా ప్రభుత్వం రైతు బరోసా నిధులు మంజూరు చేస్తున్నందున రైతులకు పెట్టుబడులకు ఇబ్బంది లేదని సూచించారు. మనం చేయాల్సిందల్లా రైతులకు సకాలంలో సాగు మెలకువలు, దిగుబడి పంటలు, మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు సాగు, పంటల మార్పిడి, పప్పు ధాన్యాల పంటల సాగు, భూ సారం కోల్పోకుండా సేంద్రియ ఎరువుల వినియోగం, భూ సారాన్ని బట్టి పంటల సాగు తదితర అంశాలపై రైతులను సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని 12 మండలాల పరిధిలోని 1,12,740 మంది రైతులకు 127 కోట్ల 18 పక్షల 31 వేల 253 రూపాయలు రైతు భరోసా నిధులు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ జరిగినట్లు తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందు నిధులు జమ కావడంతో అన్నదాతలు విత్తనాలు, ఎరువులు కొనుగోలుతో పాటు ఇతర సాగు అవసరాలకు వినియోగించడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. ఇట్టి నిధులను ఇతర అవసరాలకు వినియోగించకుండా సాగుకు మాత్రమే విని యోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. సాగుకు సన్నద్ధం అవుతున్న రైతులకు పంటల సాగు, పంట మార్పిడి చేపట్టుట, మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగు, నేల సాంద్రతను బట్టి పంటల సాగుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ టీములు విత్తన, ఎరువుల దుకాణాలను విస్త ృతంగా తనిఖీలు చేయాలని, నకిలీ విత్తనాలు విక్రయాలు చేస్తే ఉపేక్షించకుండా తక్షణమే పిడి చట్టం ద్వారా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత రావొద్దని అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. జిల్లాలో



పామాయిల్ సాగును పెంచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, పామాయిల్ సాగుకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉద్యాన,వ్యవసాయ,గ్రామీణాభివ ృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఉద్యాన వనశాకాధికారి సునీల్ కుమార్, డిఆర్డీఓ బాలక ృష? తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి సొంత ఇంటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

**- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉచిత ఇసుక వినియోగించుకోవాలి**

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



**భూపాలపల్లి జూన్ 21 పల్లె వెలుగు ప్రతినిధి:** పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని శాయంపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం మండలంలోని మైలారం,హుస్సేన్ పల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ లు నిర్మిస్తామని పేదోడిని మోసం చేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మళ్లీ పేదవారికోసం ఇళ్లు నిర్మిస్తున్నామని అన్నారు. అలాగే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను సంబధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద ఇసుక టోకెన్లు తీసుకుని వినియోగించుకోవాలని సూచించారు. విడతల వారిగా అర్హులందరికీ ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మసికే కుమార్, లడే రాజ్ కుమార్, గుండేకారి రాజేందర్, రాజు, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆల్ఫా ఒమేగా సంస్థ ఆధ్వర్యంలో పేదలకి ఆహార పదార్థాలు పంపిణీ

**పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు మండల పరిధిలోని కొనాపూర్ గ్రామంలో శనివారం అలా ేఒమేగా సంస్థ ఆధ్వర్యంలో పేదలకి ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆలా ే ఒమేగా సంస్థ దైవ సేవకులు కిరణ్ ఏలైజా మాట్లాడుతూ పేదలకి సేవ చేయటం యేసు ప్రభువు మాకు ఇచ్చిన అవకాశమన్నారు. పేదలకి , అనాథలకి బలహీనులకి యేసు ప్రభువు చేసిన పరిచర్య ఈ సందరరేగా గుర్తు చేశారు . ఆలా ేఒమేగా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిరుపేదలైన ప్రజలకు ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కట్ట రవి మరియు తదితరులు పాల్గొన్నారు.



## 1977 పిఓటి చట్టం రద్దు చేసి అసైన్డ్ భూములు ఉన్న పేద రైతులకు సర్వ హక్కులు కల్పించాలి

**అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్**




**నారాయణఖేడ్/ 21/ పల్లె వెలుగు** తెలంగాణ రాష్ట్రంలో అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులకు 1977 పి ఓ టి చట్టం రద్దు పరిచి పూర్తి సర్వ హక్కులు కల్పించాలని అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీలింగ్,అసైన్డ్ భూములను పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అప్పట్నుండి రైతులు పేదలు భూములను సాగు చేసుకుంటూ వస్తున్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన అనంతరము అసైన్డ్ భూములను పల్లె ప్రగతి డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక లకు, క్రీడ మైదానాల పెర్ల మీద రైతుల దగ్గర బలవంతంగా లాక్కుని, అసైన్డ్ భూములు కలిగి ఉన్న పేద రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 24 లక్షల మంది అసైన్డ్ భూములు కలిగిన రైతులు ఉన్నారని వారందరికీ పిఓటి చట్టం రద్దుచేసి సర్వ హక్కులను కల్పించి ఆదుకోవాల్సిందిగా సిఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అసైన్డ్ భూములు ఉన్న రైతులకు అన్యాయం జరుగుతుంటే న్యాయం చేయాలని అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులు వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేకపోయింది అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి అసైన్డ్ భూముల రైతులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి పిఓటి చట్టం రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్రం లోని ఎమ్మెల్యేలు ఎంపీలు అందరూ అసైన్డ్ భూమి కలిగి ఉన్న పేదలకు అండగా నిలవాలని కోరుతున్నట్లు తెలిపారు. ఇందులో అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పందరి, రాష్ట్ర కార్యదర్శి గౌస్ ఛిస్తి , అంబేద్కర్ పూలే సేవ సమితి డివిజన్ అధ్యక్షులు ఎస్ నర్సింలు, మహిళా జిల్లా అధ్యక్షురాలు దోసపల్లి యాదమ్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ శాతం పెంచడంలో మీడియా కీలక పాత్ర: ఈసీఐ ఉప సంచాలకుడు పవన్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులతో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయని, అటువంటి ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచడంలో మీడియా కీలక పాత్ర వహిస్తుందని భారత ఎన్నికల సంఘం ఉప సంచాలకులు పి.పవన్ పేర్కొన్నారు.


## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ




**ములుగు జూన్ 21 పల్లె వెలుగు ప్రతినిధి:** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు. గత విద్యా సంవత్సరం నుండి పాఠశాల ఉపాధ్యాయులు కొండ క ృష?మూర్తి ఆధ్వర్యంలో విద్యార్థుల అభివ ృద్ధికి వాసవి క్లబ్ తోడ్పాటున అందిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేయడం కాక, గ్రామానికి చెందిన వ్యాపారి కొమురవెల్లి కోటిలింగం, సతీష్ సేటు పాఠశాలలో వేదిక నిర్మాణానికి ముందుకు వచ్చారు. వారికి పాఠశాల ఉపాధ్యాయ బ ృందం తరఫున, గ్రామస్తుల తరఫున ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు.



## భూ భారతి దరఖాస్తుకు గడువు పొడిగించాలి మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్



**భూపాలపల్లి జూన్ 21 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండలం అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి లో ప్రజలు రైతులు తమ భూముల పట్టాలు చేయించడానికి అవకాశం ఇచ్చినందుకు దరఖాస్తులు చేసుకుంటున్నారు ఇంకా చాలామంది దరఖాస్తు చేసుకునే వారు ఉన్నారు.సమయం సరిపోవడం లేదు వారికి కూడా అవకాశం కల్పించుట కు గడువు జూలై 10వ తారీఖు వరకు గడువు పెంచాలని పేద ప్రజలు రైతుల తరఫున జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించాలని తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మామిడి శెట్టి రవీందర్,దూడపాక శ్రీనివాస్,మేడిపల్లి నవీన్,బండి శ్రీనివాస్,ఇంజపెల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప ఆలయ సన్నిధిలో యోగ ఆసనాలు వేసిన ఆర్ఎస్ఎస్ ప్రముఖులు.



**ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్ (రామప్ప )జూన్ 21 (పల్లె వెలుగు న్యూస్)** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందరరేగా వెంకటాపూర్ మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేష్. గారి ఆధ్వర్యంలో యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప టెంపుల్ ఆవరణలో ఆర్ఎస్ఎస్ ప్రముఖ శ్రీనివాస్ ఆధ్వర్యంలోయోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈయోగ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ జవహర్ లాల్, కారుపోతుల దేవేందర్, కారుపోతులయాదగిరి గౌడ్, తిరుపతి రెడ్డి .మరియు రెడ్డి శ్రీను, నాగేశ్వర్ రావు, గొల్లపల్లి రవి, కంచు కుమారస్వామి, గువ్వ శరత్, మెరుగు క ృష?మూర్తి ,కొత్త వీరాస్వామి ప్రముఖులు, పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొనడం జరిగింది. 11వ యోగ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అత్యుత్తమ శారీరక మానశికతకు ఆరోగ్యాన్ని మనకు మనం కాపాడుకునే దినచర్య కావాలనేది మాన్య ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పము. ఏమాత్రం ఖర్చు లేని యోగ వలన అనేక రుగ్మతల నుండి మనకు మనం ఆరోగ్యంగా ఉండగలమనేది ప్పుర్వం నుండి యోగను ఆచరించిన మన భారతీయ సంస్క ృతి. దీనిని అంతర్జాతీయంగా పరిచయం చేసిన మాన్య నరేంద్ర మోదీ గారు. ఈ సందరరేగా అందరికి అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు.



# మైనార్టీ మహిళలకు ప్రభుత్వం అండ





## తోటకూర వజ్రేష్ యాదవ్

**నాగారం, జూన్ 21, పల్లె వెలుగు పత్రిక :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా పథకం కింద మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 ఉచిత కుట్టు మిషన్లు చేశారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపాలిటీ లోని ప్రభుత్వ మైనార్టీ బాలికల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దీన్ హాజరై మాట్లాడారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 కుట్టుమిషన్లు అందజేశామని తెలిపారు. పథకం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ మహిళలు దీని ద్వారా లబ్ధి పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కోల కృష? యాదవ్, ముప్పా రామారావు, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మామిడ్ల ముత్యాలు యాదవ్, యాష్కి శంకర్ గౌడ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, సాయిపేట్ శ్రీనివాస్, ఘట్కేసర్ మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, చీర్యాల మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనార్టీ సోదరులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలి




**కల్వకుర్తి జూన్ 21 (పల్లె వెలుగు దినపత్రిక)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇస్తున్నటువంటి రేషన్ బియ్యాన్ని మూడు నెలలకు సరిపడా ఒకేసారి ఇస్తున్న తరుణంలో దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించని చందంగా కొంతమంది రేషన్ డీలర్లు సమయపాలన పాటించకుండా ప్రజలను ఇబ్బందిలకు గురి చేస్తున్నారని లబ్ధిదారులను మళ్లీమళ్లీ తిప్పుకుంటున్నారని రేషన్ డీలర్లు సమయపాలన పాటించే విధంగా చూడాలని కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను గారికి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ బియ్యం ఇచ్చినప్పుడు లబ్ధిదారులకు రసీదులు ఇవ్వట్లేదని చివరి లబ్ధిదారుడు వరకు రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని దానికోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ప్రతిరేషన్ షాప్ లో బియ్యం అందుబాటులో ఉంచాలని ప్రతి రేషన్ షాపు వద్ద ప్రధానమంత్రి గారి ఫోటో కనపడేలా పెట్టాలని బియ్యం తూకంలో అవకతవకలు జరగకుండా చూడాలని ఈనెల 30వ తేదీ చివరి రోజు కాబట్టి ఆ రోజు పూర్తిగా తెరిచి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష? గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి బోడ నరసింహా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్ రూరల్ మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ సీనియర్ నాయకులు కుడుముల రాంరెడ్డి కృష? బాలరాజ్ గౌడ్ పట్టణ ఉపాధ్యక్షులు అభిగౌడ్ కొల్లూరి శ్రీధర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్ బూత్ అధ్యక్షులు రాఘవేందర్ సాగర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ వర్ధంతి



**పల్లె వెలుగు న్యూస్ ( కడ్తాల్ ):** తెలంగాణ మార్గదర్శకుడు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని కడ్తాల్ మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమానికి పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక నేతలతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలిలు సమర్పించి నివాళులర్పించారు. జయశంకర్ ఆశయాలను తెలంగాణ సాధనకు వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. యాచక దశ నుంచి శాసించే దశకు తెలంగాణ రావాలె అనే సంకల్పంతో జయశంకర్ ఉద్యమ సూర్తిని స్మరించుకున్నారు. మా తెలంగాణ మాగ్గావాలె అంటూ తెలంగాణే ధ్యాస, శ్వాసగా తన జీవితాన్ని తెలంగాణ ఉద్యమానికే అంకితం చేశారని వారి సేవలను కొనియాడారు అనంతరం వృద్ధులకు పాలు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ,మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ రైతు కోఆర్డినేటర్ మంగల్పల్లి నరసింహ, మాజీ వార్డు సభ్యులు కేశని మహేష్, గురిగళ్ళ రామచంద్రయ్య,మూడ అశోక్, పాండు నాయక్, క్యామ వెంకటేష్, సిద్దిగారి వెంకటేష్,మూడ రవి,అమృతం పాండు, సిద్దిగారి దాసు, మొగిళ్ళ చెన్నయ్య, అంజి ,శ్రీను ,సురేష్ ,శ్రీకాంత్, కృష?, రమేష్ ,కుమార్, కరుణాకర్, రాఘవ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం



## విశ్వమానవాళికి భారతదేశ ప్రాచీన వారసత్వ సంపద అందించిన గొప్ప వరం "యోగ".

**కల్వకుర్తి జూన్ 21(పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి అసెంబ్లీ : రంగారెడ్డి జిల్లా, ఆమనగల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ కర్నాటి విక్రమ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆమనగల్ %గ్లూనా% బాలుర ఉన్నత పాఠశాల లోని నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి నేత శ్రీ తల్లోజు ఆచారి గారు మాట్లాడుతూ: "యోగం మన ప్రాచీన భారతీయ ఎఖీషుల పరిణత దృష్టి ఫలితంగా పుట్టిన జీవనశాస్త్రం. ఇది మనిషిని సంపూర?ంగా అభివృద్ధి చేసే పద్ధతి. శరీరానికి ఆరోగ్యం, మనస్సుకు శాంతి, ఆత్మకు శుద్ధి కలిగించే సూత్రపద్ధతి ఇది.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పట్టుదలతో యోగం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం ద్వారా భారతీయ జ్ఞానాన్ని ప్రపంచానికి తెలియజేశారు. ఈ దినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను అలవర్చుకోవాలి. ఇది ఆరోగ్య సమాజ నిర్మాణానికి పునాది వేస్తుంది. మన యువత ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని, భవిష్యత్ తరాలకు దీపస్తంభంగా నిలవాలని ఆశిస్తున్నాను. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది %--% ఆ మార్గంలో యోగా ఒక అదుతే ఆయుధం." పార్టీ సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు తదితరులు కలిసి పాల్గొనడం జరిగింది




# పేదింటి ఆడబిడ్డ చదువుకి ఆర్థిక సాయం



**పల్లె వెలుగు న్యూస్ (తలకొండ పల్లి):** ఆమనగల్లు పట్టణానికి చెందిన పేదింటి ఆడబిడ్డ శిరీష అనే అమ్మాయి గత కొన్ని రోజుల క్రితం తన తండ్రి చనిపోవడంతో తల్లి పండ్లు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తుంది. వచ్చే డబ్బులు దేనికి సరిపోకపోవడంతో తన పిల్లల్ని చదివించలేని స్థితిలో ఉన్నారు. ఈ విషయాన్ని శనివారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగా శిరీష చదువుకు తాను సహకరిస్తానని శిరీష చదువుకో అండగా నిలుస్తానని ఉప్పల వెంకటేష్ శిరీష ని ఓ ప్రైవేట్ పాఠశాలలో తన సొంత డబ్బులతో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లి తన కూతురు చదువుకు సహకరించిన ఉప్పల వెంకటేష్ కి రుణపడి ఉంటామని తెలియచేశారు.

# యోగా దినోత్సవం సందర్భంగా జగన్ సందేశం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. కోట్లాది మంది ప్రజలు యోగా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత జగన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రశాంతతను పెంపొందించడానికి యోగా ఎంతగానో సహాయపడుతుందని చెప్పారు. యోగా మన శరీరం, ఆత్మ రెండింటిపై పని చేస్తుందని తెలిపారు. అలాంటి యోగాను మన జీవితంలో ఒక భాగంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతిరోజు కాసేపు యోగా చేద్దామని సూచించారు.

# ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడి అరికట్టాలి.

**పాఠశాల పక్కన ఒక భవనాన్ని అద్దెకి తీసుకొని పుస్తకాలు అమ్ముతున్న?**

**మండల విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం విడ్డూరం.**

**శ్రీ చైతన్య,నారాయణ,గ్రీన్ వుడ్, ఎస్.ఆర్ డిజి పాఠశాలలలో ఇంత జరుగుతున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదు.**

**మామూళ్ల మత్తులో నిద్రపోతున్న మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు.**

**- వడ్లకొండ సంజయ్ మాదిగ.**

**మంచిర్యాల బ్యూరోటీ జూన్ 21, పల్లె వెలుగు** విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మాదిగ స్టూడెంట్ ఫోరం - %మీూఖీ% ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాదిగ స్టూడెంట్ ఫోరం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వడ్లకొండ సంజయ్ మాదిగ మాట్లాడుతూ.,.. ప్రవేట్, కార్పొరేట్ విద్య సంస్థల దోపిడీ రోజురోజుకు మితిమీరిపోతుందని, జీవో ఎంఎస్ నెంబర్ వన్ పాటించకుండా, యాజమాన్యాలు విద్యాశాఖ నిబంధనలు తుంగలో తొక్కి వారి ఇష్టానుసారంగా ధనార్జనే ధ్యేయంగా తల్లిదండ్రుల రక్తాన్ని డబ్బు రూపంలో జలాగల పట్టి తాగుతున్నారని అన్నారు.. మంచిర్యాల జిల్లాలో చూసుకున్నట్లయితే శ్రీ చైతన్య, నారాయణ,గ్రీన్ వుడ్ పాఠశాలలు చూసుకున్నట్లయితే విద్యార్థులను ఒక డబ్బుల కట్టల సంచిల ముఠాలగా చూస్తూ, ఫీజులు వసూలు చేస్తున్నారని,పాఠశాలలో కాకుండా పక్క భవనాన్ని అద్దెకి తీసుకొని యాజమాన్యాలు పుస్తకాలు అమ్ముతున్నారని తెలిపారు, మండల విద్యాశాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. పాఠశాలలను సేవారంగం కాకుండా వ్యాపారంలో మార్చి సూపర్ మార్కెట్లో తయారు చేశారని, ఇదంతా మండల విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే జరుగుతుందని వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద మధ్యతరగతి విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేయగలరని తెలిపారు. లేనిపక్షంలో మాదిగ స్టూడెంట్ ఫోరం తరపున దశలవారీగా ఉద్యమాలు చేస్తూ జిల్లా కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.



# ఘనంగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు.




**మంచిర్యాల బ్యూరో జూన్ 21, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు వైశ్య భవన్ నందు, ఓం అష్టోత్తర యోగా పీట్,స్వామి వివేకానంద యోగా ట్రస్ట్, ఫిట్నెస్ సెంటర్ బాయ్స్ హై స్కూల్, వాసవి క్లబ్ మంచిర్యాల,వాకర్స్ క్లబ్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యోగ, ప్రాణాయామ యొక్క గొప్పతనాన్ని తెలుపుతూ,ఆరోగ్యంశాంతి యొక్క సందేశంప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటారని, ఈ రోజు యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా తెలియజేస్తుందని,భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014లో ఐక్యరాష్ట్రసమితిలో ఈ ప్రతిపాదన చేశారని,యోగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని,ఇది ఒత్తిడిని తగ్గించి, మనస్సును శాంతపరుస్తుందని,యోగా భారతదేశ సాంప్రదాయ విజ్ఞానంలో ఒక భాగమని,ఇది శరీరాన్ని సమతుల్యం చేస్తూ, శ్వాస నియంత్రణను మెరుగుపరుస్తుందని,అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా ప్రపంచవ్యాప్తంగా యోగా పట్ల అవగాహన పెరుగాలని, ప్రతి ఏటా ఒక థీమ్‌తో ఈ రోజును జరుపుకుంటారని, 2025 థీమ్ "సామరస్యం కోసం యోగా"గా నిర?యించారని,ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తారని పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో యోగా సెషన్లు జరుపాలని యోగా ద్వారా ఆరోగ్యం, శాంతి, సామరస్యం సాధ్యమవుతాయి. ఇది వ్యక్తులను సమాజంతో సమన్వయం చేస్తుందని, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ యోగ చేయాలని,యోగా అన్ని వయసుల వారికి ఉపయోగకరమని,.ప్రతి ఒక్కరూ యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని ఇది శరీరాన్ని ఫిట్‌గా ఉంచుతుందని మానసిక ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంచుతుందని అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహిస్తుందని,ఈ రోజు యోగా యొక్క విలువను మరింతగా తెలియజేస్తుందని, యోగా గురువులు తెలియజేశారు. తదనంతరం మూడు సంవత్సరాల చిన్నారుల నుంచి తొంబై సంవత్సరాల ముసలి వరకు యోగ ఆసనాలతో పలువురుని అలరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు గుండా విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ముక్త వేణుగోపాల్,కోడూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న కేరళ మోడల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి.

**ప్రభుత్వ ఆదేశాలను పాటించని డీఈవో ఎంఈఓలను సస్పెండ్ చేయాలి.**

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ డిమాండ్.**

**మంచిర్యాల బ్యూరో జూన్ 21, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని క ృష? కాలనీలో గల కేరళ మోడల్ హైస్కూల్ యాజమాన్యం వారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ఎలాంటి అనుమతులు లేకుండా రేకుల షెడ్డులో పుస్తకాలు ఏర్పాటు చేసి అక్రమంగా పుస్తకాలను విక్రయిస్తున్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులకు ఇదంతా తెలిసే జరుగుతుందా లేక విద్యాశాఖ కళ్ళుకప్పి పాఠశాల యాజమాన్యం మోసం చేస్తుందా.అధిక రేట్లకు పుస్తకాలను అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్న కేరళ పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలని పాఠశాల గుర్తింపును రద్దు చేస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని %ూణూఖ,ూ×ాదీ,ఖూఖీ×% వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు%వీ=జ% సిబ్బంది వచ్చి తక్షణమే వీటిని అమ్మకూడదని కేరళ మోడల్ స్కూల్ యాజమాన్యానికి హెచ్చరికలు జారీ చేశారని తెలిపారు. ఈ సందరరేగా వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ..... మళ్లీ పాఠశాలలో బుక్స్ ఇతర సామాగ్రి అమ్మెనచో ఈ పాఠశాల గుర్తింపును రద్దుచేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు..దోపిడీ ఏంటని ప్రశ్నిస్తే తాళాలు వేసుకొని పారిపోయిన యాజమాన్యం.తప్పు చేయనప్పుడు తాళాలు వేసుకోవడం దేనికి. తెలంగాణ ప్రభుత్వం విద్యా సంస్థలపై చేసే ప్రకటనలు జిల్లాలో విద్యాశాఖ అధికారులు తీరు పూర్తిగా విరుద్ధంగా ఉంది.త్వరలోనే సీఎం ఓ ఆఫీసులో జిల్లాలో వీరి అక్రమాలపై, సహకరిస్తున్న అధికారులపై పూర్తిస్థాయి సాక్షలతో ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ూ×ాదీ% జిల్లా కార్యదర్శి సన్నీ గౌడ్,%ఖూఖీ×% జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, నాయకులు సికిందర్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.




# నవతెలంగాణ ఎడిటర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు.



**మంచిర్యాల బ్యూరో జూన్ 21, పల్లె వెలుగు** హైదరాబాద్, జూన్ 21న నవతెలంగాణ పత్రిక ఎడిటర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాంపల్లి రమేష్ ను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు శనివారం కలిసారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు తదితరులు ఎడిటర్ ను కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా జర్నలిస్టుల సమస్యలు, సంఘం కార్యక్రమాలపై చర్చించారు.

# ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం






**తహసిల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మెరీ**

**కొత్తపల్లి- పల్లె వెలుగు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమమును తహసిల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మెరీ ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమములు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమమునకు సంబంధించి కొత్తపల్లి మండలం నందు మొత్తము 218 మంది ట్రైనర్ లను, 14782 మందిని యోగా కొరకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది. 218 మంది ట్రైనర్ల ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం నందలి ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో అందరికీ యోగా శిక్షణ కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహించడం జరిగినది. 2025న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొవడం జరిగింది ఈ కార్యక్రమంలో 21094 మంది యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు కొత్తపల్లి గ్రామపంచాయతీ వెన్నెల గార్డెన్స్ నందు జరిగిన యోగా కార్యక్రమం లో మండల వైద్యాధికారులు గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి గ్రామ సచివాలయ సిబ్బంది మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయుష్ అధికారి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా కార్యక్రమంలో దిగ్విజయంగా ముగించడం జరిగినది



**మంచిర్యాల జిల్లా లక్షట్టిపెట్ లోని నూతన పాఠశాల భవనాన్ని, జూనియర్ కళాశాల భవనాన్ని సందర్శించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.**

**మంచిర్యాల బ్యూరో జూన్ 21, పల్లె వెలుగు** లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలను సందర్శించి, పలు సూచనలు చేసిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. ఈసందరరేగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు. మాట్లాడుతూ.... ప్రైవేట్ స్కూల్ లో చెప్పే విద్య కన్నా ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్య మా ఉపాధ్యాయులు అందిస్తారని చెప్పారు. విద్య రంగంలో మంచిర్యాల నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండాలని నా కోరిక అని చెప్పారు. ఆ విధంగా అన్ని రకాలుగా ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





# చెట్ల బెరడు, వేర్ల నుండి అనేక జబ్బులను నయం చేస్తున్న ఒక వైద్య నారాయణుడు.



**మంత్రాలయం జూన్ 21 (పల్లె వెలుగు ప్రతినిధి)** క్యాన్సర్ వ్యాధి ఏస్థితిలో ఉన్నా కూడా వేలాది మందికి నయం చేశారనే విషయం మీకు తెలుసా?అయితే ఒక్కసారి చదవండి. అందరికీ తెలియజేయండి. ఆవైద్య నారాయణుడి పేరు ఎన్.ఎస్. నారాయణ మూర్తి.

**ఆయన హాస్పిటల్ పేరు:-** ఎన్.ఎస్.నారాయణమూర్తి క్యాన్సర్ వైద్య సెంటరు. నరసీపురా, గౌతంపురా పోస్టు, సాగర్ రోడ్డు. షిమోగా కరా?టక ఫోన్ నెంబరు 08183-258033. క్యాన్సర్ మెడిసిన్ ఇచ్చు శ్రీ ఎన్.ఎస్.నారాయణమూర్తి గారు హిందీ, కన్నడ, భాషలలో మాట్లాడుతారు. తెలుగు మాట్లాడితే అర్థం చేసుకొంటారు. రిపోర్ట్స్ లేకపోతే రోగిని పరిశీలించి చూసి మందు ఇస్తారు. స్కానింగ్ రిపోర్ట్స్ వుంటే మంచిది. ఒక్క క్యాన్సర్ కే కాకుండా చాలా రోగాలకు ఆయన మందును ఇస్తారు. మందు వాడే విధానము కరపత్రము రూపములో ఇస్తారు. ఆయన ఫోన్ నంబర్ 08183-258033 , కానీ వ్యక్తిగతముగా కలిస్తేనే మంచిది. అపాయింట్మెంట్ అనేది లేదు, క్యూలైన్లలో ఎవరు ముందుగా వుంటే వారికి మందు ఇవ్వటం జరుగుతుంది. చాలా సీరియస్ స్థితిలో వున్న పేషంట్ కు ప్రత్యేకంగా చూసి మందు ఇచ్చి పంపుతారు. 18 రకాల క్యాన్సర్లకు మందు ఇస్తారు, ఎటువంటి స్థితిలో ఉన్నా వారు చూసి నిర్ధారణ చేసి మందు ఇస్తారు. పేషంట్ పోవాల్సిన అవసరంలేదు రిపోర్ట్స్ తీసుకొని పేషంట్ స్థితి తెలిసినవారు ఒక్కరు పోతే చాలు. పేషంట్ వెళ్ళగలిగే స్థితిలో ఉంటే అభ్యంతరం లేదు, పేషంటును వారు చూస్తారు. ఇతర దేశాలనుండి చాలామంది వస్తున్నారు. గురువారము, ఆదివారము ఈరెండురోజులు మాత్రమే ఉదయము 8:00 గంటల నుండి అందరిని చూసి మందులు ఇచ్చిగాని వెళ్ళరు. అర్ధరాత్రి అయిన సరే గురువారం మందు పొందాలి అంటే బుధవారం పొద్దుటి నుండే రోగులు సంఖ్య పెరుగుతుంది. ఆదివారం మందుపొందాలి అంటే శనివారము పొద్దుటి నుండే ముందు పంపిణీ మొదలు అవుతుంది. కోటీశ్వరుడు అయినా పేదవాడు అయినా అందరూ అక్కడ సమానమే షిమోగలో లాడ్జింగ్, సౌకర్యం కలదు.

# మైనింగ్ శాఖ రివ్యూ మీటింగ్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి డా. వివేక్ వెంకటస్వామి.



**మంచిర్యాల బ్యూరో జూన్ 21, పల్లె వెలుగు** ఈ రోజు డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో నిర్వహించిన మైనింగ్ శాఖ రివ్యూ మీటింగ్ లో తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మైనింగ్ శాఖ ఉన్నత అధికారులతో కలిసి వివిధ అంశాలపై మంత్రి సమీక్ష జరిపారు. శాఖలో ఉన్న ప్రస్తుత పరిస్థితులు, మైనింగ్ అనుమతులు, శ్రమికుల సంక్షేమం, రెవెన్యూ పెంపు, భద్రతా చర్యలు తదితర విషయాలపై మంత్రివర్యులు %ాటటఅఎఖశ్రీం% నుండి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందరరేగా మంత్రి డా. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ....: మైన్‌ల నిర్వహణలో పారదర్శకత, కార్మికుల హక్కులు, పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వానికి పూర్తి కట్టుబాటు ఉంది. మైనింగ్ ద్వారా ఆదాయం పెరగడంతోపాటు, ప్రజలకు నష్టము కలగకుండా చూసే విధంగా శాఖ వ్యవహరించాలి అని స్పష్టం చేశారు. అధికారులను తగిన సూచనలు చేస్తూ, సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# వైయస్సార్ ఇన్చార్జి అధ్యక్షురాలు బుట్టా రేణుక కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నందవరం వైఎస్ఆర్ నాయకులు





**నందవరం, పల్లె వెలుగు జూన్ 21** ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక జన్మదినం నందవరం మండలంలోని మూడు రోడ్ల కూడలిలో వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు జే. శివారెడ్డి నేత ృత్వంలో కేక్ కటింగ్ చేసి జన్మదినాన్ని సందడిగా జరిపారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న రేణుక , సేవా మనోభావంతో ప్రజల మధ్య ఉన్నతమైన రాజకీయ విలువలకు నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు నిఖిల్ చక్రవర్తి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షిరెడ్డి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు సోమలగూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామకోటేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగ సందర్భంగా యోగాసనాలతో టీచర్స్ మరియు విద్యార్థులు

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 21:** ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగ సందరరేగా కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నిర్దేశించిన సమయానికి పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అంతా కలిసి ఒకే చోట యోగాసనాలు వేయడం జరిగింది. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి వజ్జ సుజాత మరియు కొత్తపల్లి పోషన్న యోగా గురువు ( ఇంగ్లీష్ టీచర్)ఇద్దరు కలిసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు వ్యాయామం నుండి మొదలుకొని సూర్య నమస్కారాలు, ఆసనాలు ప్రాణాయామం, ధ్యానం వరకు గల మెలకువలను వివరిస్తూ వేయించడం జరిగింది. చిన్న వయసు నుండి వ ృద్ధుల వరకు అనేక రకాలుగా అనారోగ్యానికి గురవుతూ తనువు చాలిస్తున్న ఈ సందరరేలో ఆరోగ్యానికి మించిన భాగ్యం లేదు అన్నట్లుగా వారిరువురూ యోగాకు సంబంధించిన ఉపయోగాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి ఎర్రం సుమతి గారు కూడా పాల్గొని ఆసనాలు వేయడం జరిగింది. వారు ఈ సందరరేగా మాట్లాడుతూ డబ్బులు వెచ్చించకుండానే ఉచితంగా అందుబాటులో ఉన్న యోగాను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు బాలాజీ గారు మాట్లాడుతూ, శరీరానికి మరియు మనసును అనుసంధానం చేస్తే ఎంతటి ఇబ్బంది నుండైనా ఆరోగ్యంగా ఎలా ఉండవచ్చునో ఈ యోగా ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు.ఎన్ని మందులు వాడినా మొండి రోగాలు నయం కావు అని అన్నారు. కోట్లు వెచ్చించిన నయం కానీ రోగాలు కేవలం అష్టాంగ యోగా వల్ల మాత్రమే సాధ్యమవుతుందన్నారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com